నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం
21-1-2025
పేజీలు 11
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




## అప్పన్న స్వామి సన్నిధిలో హెూం మంత్రి అనిత



**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్**
సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి హెూం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో హెూంమంత్రికి అధికారులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం స్వామివారి దర్శనం అనంతరం అనితకు పండితులు వేద ఆశీర్వచనం ఇవ్వగా, స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ తెలుగు మిగతా 2లో

## చట్టసభలు ఏడాదిలో కనీసం
# 75 రోజులు సమావేశాలు జరపాలి
### రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగం మరి ఎంతో బలపడుతుంది : పాట్నా సభలో కోరిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్**
బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగుతున్న 85వ అఖిల భారత సభాపతుల మహాసభలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. తన ప్రసంగాన్ని స్వయంగా తెలుగులో చేయడం గొప్ప ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆయన ప్రసంగం ద్వారా తెలుగు భాష గొప్పతనాన్ని, దాని చారిత్రక ప్రాధాన్యతను, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలుగులో మాట్లాడటం వల్ల మహాసభలో ప్రత్యేకమైన ప్రశంసలు అందుకున్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రశంసిస్తూ, దేశవ్యాప్తంగా తెలుగువారి గౌరవాన్ని నిలబెట్టే విధంగా ఆయన ప్రసంగం సాగింది. 75 ఏళ్ల ప్రజాస్వామ్య ప్రయాణం గురించి మాట్లాడుతూ, "మన రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా రాజ్యాంగం సవరించడం వలన ప్రజాస్వామ్య బలానికి సూచన" అని అన్నారు. ప్రతి సవరణ మన ప్రగతికి ఎదురైన అడ్డంకులను తొలగించడానికి, రాజ్యాంగాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడిందని వివరించారు. శాసనసభల పని దినాలు తగ్గిపోతున్న అంశాన్ని ప్రస్తావిస్తూ, "పని దినాలు తగ్గితే ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. 100కు



పైగా సభ్యులున్న చట్టసభలు ఏడాదిలో కనీసం 75 రోజులు సమావేశాలు జరపాలని" ఆయన సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరం కనీసం 75 రోజులు చర్చలు జరగడం అవసరమని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 50 శాతం మంది కొత్త సభ్యులుగా ఎన్నికయ్యారని, వారు యువ నాయకులు, తెలివితేటలతో కూడినవారని అన్నారు. అయితే, సభ నియమాలు, పద్ధతులు వారికి కొత్త కావడంతో, వారికి అవగాహన తరగతులు నిర్వహించడం ద్వారా సభా విధులు పట్ల అవగాహన పెంపొందించాలని సూచించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రసంగం తెలుగు భాష గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడం ద్వారా మహాసభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## రాముడి విగ్రహం ధ్వంసం చేసిన
# వ్యక్తికి బహుమానమా?
### మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ

**విజయనగరం బ్యూరో , జనవరి 20, మేజర్ న్యూస్:**
మూడేళ్ల క్రితం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రామతీర్థం ఆలయంలో రాముడి విగ్రహం ధ్వంసం (తల నరికిన) ఘటనలో నిందితుడి(ఏ2) గా ఉన్న వ్యక్తికి సీఎం సహాయ నిధి నుంచి రూ.5 లక్షలు సాయం ఇవ్వడం చూస్తుంటే ఆ ఘటనలో టీడీపీ పెద్దల పాత్రపై అనుమానాలు వస్తున్నా యని మండలి విపక్షనేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఆ కేసులో నిందితుడికి ప్రభుత్వ సొమ్ము ఇవ్వడమే కాకుండా ఆ కార్యక్రమంలో మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పాల్గొనడం ద్వారా ప్రజలకు ఏం సందేశం పంపుతున్నారని విజయనగరంలో మీడియాతో మాట్లాడిన మండలి విపక్షనేత ప్రశ్నించారు. ఆరోజు సంఘటన జరిగినప్పుడు ప్రభుత్వం అతడిపై రాజకీయ ఉద్దేశంతో కేసు పెట్టినట్టు భావించి ఉంటే, కూటమి ప్రభుత్వం విచారణ జరిపించి దాన్ని వెంటనే వెనక్కి తీసుకోవా ల్సిందన్నారు. తప్పుడు కేసు పెట్టారని నిర్ధారించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలా కాకుండా, ఒకవేళ అతడు నిందితుడే కాదని చెప్పదల్చుకుంటే.. కూటమి ప్రభుత్వం అసలు నిందితుడిని పట్టుకుని చట్టం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. అదేమీ



లేకుండా ప్రజల సొమ్మును సీఎం సహాయ నిధి నుంచి నిందితుడికిచ్చి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇంత దారుణం జరుగుతుంటే హిందూ సనాతనవాదిగా గొప్పగా ప్రకటించుకున్న పవన్ కళ్యాణ్, హిందూ మతానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారం చేసుకునే బీజేపీ ఏం చేస్తున్నా యని, వారెందుకు నోరు మెదపడం లేద న్నారు. ప్రభుత్వ చర్యను వారెలా సమర్థిస్తున్నారని ప్రశ్నించారు. రాజకీయంగా ఆదుకో వాలనుకుంటే.. పార్టీ ఫండ్ నుంచి ఇవ్వాలని బొత్స సత్యనారాయణ అన్నారు. ఎరువుల్లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కానీ, ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. సంక్రాంతి పండగ పేరుతో, కోడి పందాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ అంటూ, ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నారని. కానీ ప్యాకేజీ పేరుతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వేగంగా అడుగులు ముందుకేస్తున్నారన్నారు. అందుకే ప్రైవేటీకరణ ఆగిపోతుందని ఏ ఒక్కరూ చెప్పడం లేదన్నారు. రాష్ట్రానికి వచ్చిన ప్రధాని, కేంద్ర హెూంమంత్రితో ఆ మాట చెప్పించకపోవడం వెనుక మతలబ్ కూడా ప్రైవేటీకరణ చేయడమేనని స్పష్టంగా తెలుస్తోందన్నారు కూటమి నాయకుల అబద్ధపు హామీలు నమ్మి అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారన్నారు. విద్యార్థులు, రైతులు, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారులు.. ఎవ్వరినీ వదలకుండా అందరినీ కూటమి నాయకులు వంచించారని బొత్స గుర్తు చేశారు.

## మూడు రోజులపాటు రథసప్తమి వైభవం
### తొలిసారి హెలికాప్టర్ టూరిజం - వేడుకల నిర్వహణపై జిల్లా అధికారుల సమీక్ష





**శ్రీకాకుళం టౌన్, జనవరి 20, మేజర్‌న్యూస్:**
అరసవిల్లి రథసప్తమి వేడుకలను జిల్లాలో మూడు రోజుల పాటు అంబరాన్ని తాకేలా, జిల్లా పర్యాటకానికి ఊపిరి పోసేలా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఫిబ్రవరి 2 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న వేడుకలలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా అధికారులతో కార్యక్రమాల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కూడా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రథసప్తమి ఉత్సవాలను మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తొలి రోజు 80 ఫీట్ రోడ్డు వద్ద ఉదయం 7 గంటలకు సామూహిక సూర్య నమస్కారాలతో వేడుకలు ప్రారంభమవుతాయని, అనంతరం మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్, కర్రసాము, సంగిడీలు, ఎద్దుల బండ్ల పోటీలు, వెయిట్ లిఫ్టింగ్ వంటి గ్రామీణ క్రీడలు నిర్వహిస్తామని చెప్పారు. డచ్ బిల్డింగ్ వద్ద హెలికాప్టర్ టూరిజం ఏర్పాటు చేసామని, 80 అడుగుల రోడ్డు వద్ద వివిధ రకాల స్టాల్స్, అక్కడే ఫుడ్ స్టాల్స్ కూడా అందుబాటులో ఉంటాయని మిగతా 2లో

## సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి
### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్**
సంపూర్ణ అక్షరాస్యత కొరకు అందరూ కృషి చేయాలని విజయకృష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరం లో వయోజన విద్యా వాచకములు, వాలంటరీ మార్గదర్శకాలు పుస్తకాలను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వయోజన విద్యాశాఖ ద్వారా అమలుచేస్తున్న ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని తెలిపారు. జిల్లాలో మొదటి దశలో 11900 మంది అబ్యాసకులను, 1190 మంది వాలంటీర్లను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో మండల అభివృద్ధి అధికారులు, ఎపిఎం లకు రెండుదశల శిక్షణ పూర్తిచేయడం జరిగిందని, మండల స్థాయిలో వాలంటరీ టీచర్లకు ఒక దశ శిక్షణ పూర్తిచేసి, రెండవ దశ ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో గల మహిళా స్వయంశక్తి సంఘాల యందు నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. వయోజన విద్యాతరగతులు నిర్వహించుటకు అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, పంచాయితీ కార్యాలయాలు, సామాజిక భవనాలు వినియోగించుకోవచ్చునని తెలిపారు. అన్ని మండలాలకు పాఠ్యపుస్తకములు పంపిణీచేసి, వెంటనే తరగతులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, వయోజన విద్యాశాఖ సహాయ సంచాలకులు డి. చిన్ని కృష్ణ, డిఆర్డిఎ ప్రోజెక్టు డైరెక్టరు కె. శచీదేవి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి అనకాపల్లి ఎస్. మంజులవాణి పాల్గొన్నారు.



## పోలీసులు ఓపికగా సమస్యలు వినాలి
### ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి -గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపండి -ఛార్జ్ షీట్ల విషయంలో అలసత్వం వహించద్దు : హెూం మంత్రి అనిత



**మర్రిపాలెం, జనవరి 20, మేజర్‌న్యూస్:**
గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌ను హెూం మంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోపాలపట్నం పీఎస్ ను మంత్రి తనిఖీ చేసిన సమయంలో విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రతబాగ్చివిడియో కాన్ఫరెన్స్ లో (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) (పీ.జి.ఆర్.ఎస్) నిర్వహిస్తుండగా, హెూం మంత్రి అనిత పాల్గొని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిపీని ఆదేశించారు. పోలీసులకు హెూంమంత్రి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో సీ.సీ కెమెరాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులను పరిశీలించి, రౌడీ షీటర్ల వివరాలపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై మిగతా 2లో

## జన్మన్ ఇళ్ల యూనిట్ విలువ పెంచాలని డిమాండ్



**అరకులోయ, జనవరి 20, మేజర్‌న్యూస్**
ప్రధానమంత్రి జన్మన్ వికాస్ యోజన పథకం ఇళ్ల యూనిట్ విలువ పెంచాలని ఆదివాసీ గిరిజన సంఘం మండలశాఖ అధ్యక్షుడు గెమ్మెల. చిన్నబాబు డిమాండ్ చేశారు.మండలంలోని సుంకరమెట్ట పంచాయతీకి చెందిన సంఘంవలస, దాబుగుడ గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనులను ఆయన సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మండల ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు చిన్నబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం కష్టమవుతోందన్నారు.సిమెంటు,ఇసుక,ఇనుము ధరలతో పాటు కార్మికుల కూలి రేట్లు విపరీతంగా పెరగడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఆదిమ జాతి గిరిజనుల ఇల్ల నిర్మాణం కోసం మంజూరు చేస్తున్న నిధులు సరిపడడం లేదని ఆయన వివరించారు. రెండు లక్షల 39 వేల రూపాయల ఖర్చుతో పి వి టి జి కుటుంబాల ఇళ్ల నిర్మాణాలు సాధ్యపడడం లేదని,ఈ మిగతా 2లో

6

## రీ సర్వే.. మళ్ళీ ప్రారంభం..!
### తొలుత పార్వతీపురం మండలం గోపాలపురం గ్రామంలో.. -తర్వాత అన్ని గ్రామాల్లోనూ... -నాలుగు నెలల్లో ప్రక్రియ పూర్తి

**పార్వతీపురం, జనవరి 20, మేజర్‌న్యూస్**
జిల్లా లో భూముల రీ సర్వే మళ్లీ మొదలైంది. ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామంలో ఈ నెల 20 నుంచి ప్రభుత్వ భూముల్ని కొలుస్తున్నారు. 30వ తేదీ నుంచి ప్రైవేట్, వ్యవసాయ భూములకు కొలతలు వేస్తారు.. తర్వాత మిగిలిన గ్రామాల్లోనూ రీ సర్వే చేపడతారు. ఈ మొత్తం ప్రక్రియను నాలుగు నెలల్లో పూర్తి చేయ సున్నారు. రైతుల సమక్షంలో వారి ఆమోదంతోనే రీ సర్వే చేసేందుకు రెవెన్యూ అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రీ సర్వేను తక్కువ వ్యవధిలో ఏకపక్షంగా నిర్వహించారు. భూముల విస్తీర్ణం తగ్గిందని, హద్దులు మార్చేశారని, హక్కు పత్రాల్లో తప్పులు దొర్లాయని రైతులు పెద్ద సంఖ్యలో వినతులు అందించారు. అన్న దాతల ఆవేదనను పరిగణనలోనికి తీసుకున్న కూటమి ప్రభుత్వం వారికి కల్పించి.. ఆ తర్వాతే రీ సర్వే చేపట్టాలని జిల్లా అది కారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అవగాహన ముందస్తు సమాచారంతో జిల్లా లో లో 15 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. పార్వతీపురం లో 54రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి.ఇప్పటికే మిగతా 2లో



# తవ్వుకునోడికి.... తవ్వుకున్నంత..!
### వేటజంగాలపాలెంలో కోట్లలో అక్రమ వ్యాపారం -లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి -అధికారులతో అక్రమార్కుల కుమ్మక్కు



**అనకాపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్:**
మండలంలోని వేటజంగాలపాలెం గ్రామంలో ప్రతి రోజు కోట్ల రూపాయల విలువ గల మెటల్, గ్రావెల్, కొండ రాయి అక్రమ వ్యాపారం పుణ్యమా అని టన్నుల కొద్దీ ప్రతి రోజు తరలిపోతుంది. గ్రామ సర్వే నంబర్ 84 లో ఏ ఒక్క క్వారీకు ప్రభుత్వ అనుమతులు లేకపోయినా ఒక్కొక్క క్వారీ నుంచి దర్జాగా పదుల సంఖ్యలోని లారీల్లో అక్రమంగా మెటల్ తరలించుకుపోతున్నారు ఇక్కడి అక్రమ వ్యాపార నిర్వాహకులు. తాడి చెట్లంత లోతున అక్రమంగా తవ్వేసిన, రేయింబవళ్ళు తరలించుకుపోతున్నా అధికారులకు తెలియకపోవడం విశేషం. రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో ఈ ప్రాంతంలో విరివిగా తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**అధికారులతో అక్రమార్కుల కుమ్మక్కు**

అనకాపల్లి మండలంలోని రెవెన్యూ, పంచాయతీ, పోలీసు, మైన్స్, రవాణా తదితర పలు శాఖల అధికారులతో అక్రమార్కుల కుమ్మ క్కు అవుతున్నారనేది ఇక్కడ బహిరంగ రహస్యం. సాధారణంగా క్వారీ నిర్వహణకు డెడ్ రెంట్, లీజ్, ఈసీ, గ్రామ సభ ఆమోదం ఇలా పలు రకాల అనుమతులు అవసరం. కానీ వేట జంగాల పాలెంలో అనధికారంగా నిర్వహిస్తున్న సుమారు 10 నుంచి 12 క్వారీలలో ఎటువంటి అనుమతులు లేకుండానే తవ్వేసుకొని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు పలువురు అక్రమ వ్యాపారస్థులు. ఇదంతా ఎలా సాధ్యం అని మీరు ఆశ్చర్య పోవక్కర్లేదు. ఎందుకంటే క్వారీ లో మెటల్ అనదికారికంగా తవ్వేసి అమ్ము కోవాలంటే సదరు అడ్డుకునే అధికారులతో కుమ్మక్కు అయిపోతే సరిపోతుంది లే అనేది ఇక్కడ అక్రమ వ్యాపారస్థులు పాటిస్తున్న తీరు.

**అనకాపల్లిలో విజిలెన్స్ నిఘా ఏమైనట్లు..**

ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంభందించి రీజినల్ విజిలెన్స్ స్క్వాడ్ అధికారులు నిఘా పూర్తిగా అనకాపల్లి జిల్లా పై కొరవడింది అని చెప్పక తప్పడం లేదు. ఒక ఏడీతో సహా ఏడుగురు సిబ్బంది ఉన్న ఈ టీమ్ అనకాపల్లి జిల్లా పై దృష్టి సారించాలి. ఒక వైపు ఉమ్మడి విశాఖ జిల్లాలోని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు కూడా అక్రమ వ్యాపారస్థులపై దృష్టి సారించి అనకాపల్లి మైన్స్ అధికారుల చెంప పెట్టుగా అక్రమ మైనింగ్ ను అరికట్టాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ప్రభుత్వ ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ఒకే రోజులో మూడిళ్లలో దొంగతనాలు

### బంగారం, వెండి అపహరణ



చీపురుపల్లి జనవరి 20 మేజర్ న్యూస్:

పట్టణ పరిధిలో లెక్చరర్స్ కాలనీ, కొత్తగవిడి వీధి, కోట దుర్గ వీధిలో ఒకే రోజులో వరుస దొంగతనాలు చోటు చేసుకున్నాయి. కొత్తగవిడి వీధిలోని పలు ఇళ్లల్లో వాహనాల్లో పెట్రోలు దొంగలించగా లెక్చరర్స్ కాలనీలో రెండిల్లల్లో, కోటదుర్గ వీధి ఒక ఇంటిలో ఆదివారం వరుస దొంగతనాలు జరిగాయి. ఎస్సై ఎల్ దామోదర్ రావు ఇచ్చిన వివరాలు మేరకు పండగ సెలవులకు ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిన లెక్చరర్స్ కాలనీలోని రామకృష్ణారెడ్డి ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు చొరబడగా ఇంటిలో ఏమి దొరకకపోవడంతో వస్తువులు చిందర వందర చేసి వెళ్లిపోయారు. అదేవిధంగా కోట దుర్గ వీధిలో అరవిందో అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న బొత్స శ్రీహరి ఇంట్లో ప్రవేశించి దొంగతనానికి ప్రయత్నించారు. చుట్టుపక్కల వారు అప్రమత్తం కావడంతో దొంగలు పారిపోయినట్లు వివరించారు. లెక్చరర్స్ కాలనీలోని పెద్ది మహేశ్వర రావు ఇంట్లో ప్రవేశించి ఒక కేజీ వెండి, ఏడు గ్రాముల బంగారం చోరీకి గురైనట్లు బాధితులు వివరించారన్నారు. ఈ మేరకు క్లూస్ బృందాన్ని రప్పించి పరిశీలన జరిపించి కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇళ్లకు తాళాలు వేసి పొరుగు ప్రాంతాలకు వెళ్లే వారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంకుల్లో భద్రపరచాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. వరుస చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు భయభ్రాంతులకు గురికా వద్దని రాత్రి వేళ గస్తీ మరింత కట్టుదిట్టం చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## పాఠశాల కొత్త భవనం ఎక్కడ..?

### పట్టించుకునే నాథుడే కరువాయే..!

**వైసిపి ప్రభుత్వం హయాంలో భవనం తొలగింపు.. - నేల పైనే.. విద్యార్థుల చదువులు..**

గాజువాక, జనవరి 20 ,మేజర్ న్యూస్



ప్రభుత్వ పాఠశాలల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, కనీసం ప్రభుత్వ పాఠశాల లపై దృష్టి సారించడం లేదు అనేందుకు నిదర్శనంగా మారింది గాజువాక 76వ వార్డు నడుపూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. గత ప్రభుత్వం వైసిపి పాలనలో పాఠశాల నూతన భవనం నిర్మిస్తామంటూ ఉన్న భవనాన్ని తొలగించి పునాది వేసి అలాగే వదిలేశారు. సుమారు 2ఏళ్లు గడుస్తున్న నేటికీ పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. నాటి నుండి నేటి వరకు ఈ భవనాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

**నేల పైనే విద్యార్థుల చదువులు..**

పాఠశాల భవనం తొలగించడం తో విద్యార్దులు నాటి నుండి నేటి వరకు ఆరు బయట చెట్లు కింద, ఉన్న భవనంలోనే సర్దుకుంటూ నేల పై కూర్చుని చదువుకుంటు విద్యార్దులు ఇబ్బందులు పడుతున్నారు.

**ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లి దండ్రులు...**

ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్దులు అందరూ నిరు పేద కుటుంబానికి చెందిన పిల్ల లు ఉంటారని, విద్యార్దులకు కనీస వసతులు కల్పించక పోతే ఎలా అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై దృష్టి సారించి పాఠశాల భవనం త్వరగా పూర్తి చేసి విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆంధ్ర పెరియార్ డాక్టర్ జయగోపాల్‌కు ప్రతిష్టాత్మక పెరియార్ అవార్డు...



అక్కయ్యపాలెం, జనవరి 20: మేజర్ న్యూస్

ఆంధ్ర పెరియార్, అంతర్జాతీయ హక్కుల నాయకులు, భారత నాస్తిక సమాజం, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ కు వారి మరణానంతరం చెన్నైలోని ద్రవిడ కజగం, పెరియార్ తమిళ్ ఫోరంచే పెరియార్ అవార్డును ఈ నెల 15న ద్రవిడ కజగం నాయకులు డాక్టర్ కె వీరమణి అందించినట్లు భానాస నాయకులు టి శ్రీరామ్మూర్తి, వై. నూకరాజు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక పౌర గ్రంథాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అవార్డు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి విశాఖ, తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన భానాస, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారన్నారు. 1972లో డాక్టర్ జయగోపాల్ చే స్థాపించబడ్డ భానాస దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో విరివిగా మూఢనమ్మకాల నిర్మూలనకై, హక్కుల సాధనకై విరివిగా కృషి చేసిందని, దళితులపై, స్త్రీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, మానవహక్కుల పరిరక్షణకై చేసిన కృషికి గుర్తింపుగా ప్రతిష్టాత్మక పెరియార్ అవార్డును అందించడం జరిగిందని వారు అన్నారు. అంతర్జాతీయంగా మానవ హక్కులకై కృషిచేసిన డాక్టర్ జయగోపాల్ కు గతంలో కెనడా సంస్థచే "పెన్ ఆఫ్ బ్రేవ్ మైండ్స్" అవార్డు కూడా వచ్చిందన్నారు. సిపిఐ పార్టీ నాయకులు మరుపిల్ల పైడిరాజు మాట్లాడుతూ డాక్టర్ జయగోపాల్ కు ఈ అవార్డు రావడం సముచితమని, అవార్డుకు ఆయన అన్ని విధాల అర్హులని అన్నారు. తమిళనాడులోని పెరియార్ ఈవి రామసామి ఆలోచనలు, ఆయన సిద్ధాంతాలు ఉభయ తెలుగు రాష్ట్రాలలో విరివిగా ప్రజలలోకి తీసుకు వెళ్లడంలో డాక్టర్ జయగోపాల్ ముందు వరుసలో ఉంటారన్నారు. డాక్టర్ జయగోపాల్ ఆధ్వర్యంలోనే ఆర్కే బీచ్ వద్ద పెరియార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో భానాస కేంద్ర కమిటీ నాయకులు జె రవి,
జె శ్యామల, జె సునీత, రాం ప్రభు, విజ్ఞానంద్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరులకు ఇత్తడి పల్లెములు బహుకరణ



మునగపాక జనవరి 20 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక లో శ్రీ శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల దేవస్థానంలో రాములు వారికి సంబందించి ధనుర్మాసం సందర్భంగా ఆన వాయితీ గా అమ్మవారికి ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్ శ్రీమతి స్వాతి దంపతులు సమర్పించిన ఇత్తడి పల్లెములు మరియు స్వీట్స్ శ్రీ గౌరీ పరమేశ్వరుల అమ్మవారికి నైవేధ్యంగా సమర్పించినారు పెంటకోట విజయ్ శ్రీమతి స్వాతి దంపతులు చేతుల మీదుగా 350 మంది భక్తులకు అందజేయడం జరిగినది. వీరికి దేవస్థానం కమిటీ చైర్మన్ ఆడారి సూర్య చంద్ర రావు మరియు గౌరవ అధ్యక్షులు పెంటకోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ దంపతులను సన్మానించడం జరిగినది

## మూడు రోజులపాటు రథసప్తమి వైభవం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. అలాగే ఏడు రోడ్ల నుండి అరసవెల్లి ఆలయం వరకు ఘనంగా శోభ యాత్ర నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. 80 అడుగుల రోడ్డు వద్ద సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని, రాత్రి 9.30 గంటలకు అక్కడే అద్భుతమైన లేజర్ షో, రాత్రి 10 గంటలకు డచ్ బిల్డింగ్ వద్ద క్రాకర్స్ షో ఉంటాయని అన్నారు. మూడు రోజుల పాటు అరసవెల్లి ఆలయంలో సూర్య యాగం ఉంటుందని, ఆలయం వద్ద వివిధ దేవాలయాల మోడళ్లు ప్రదర్శించనున్నట్టు చెప్పారు. ఆయా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా పలువురు అధికారులకు బాధ్యతలు అప్పగించామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్ పద్మావతి, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ సిహెచ్ వివేకానంద, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా, డి ఎస్ డి ఓ శ్రీధర్, పర్యాటకశాఖ అధికారి ఎన్ నారాయణరావు పాల్గొన్నారు.

## పోలీసులు ఓపికగా సమస్యలు వినాలి

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి సారించాలని పోలీసులకు సూచించారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించారు. ఛార్జ్‌షీటు విషయంలో ఆలస్యం చేయవద్దని, ట్రాఫిక్, పార్కింగ్‌పై దృష్టి సారించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజల కష్టం వినాలన్నారు. ఫిర్యాదుదారులకు ఇబ్బంది లేకుండా త్వరగా ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీలను వెంటనే అందజేయాలని ఆదేశించారు. ప్రజలతో మాత్రం దురుసుగా ప్రవర్తించవద్దన్నారు. వేపగుంట నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు హోంమంత్రి. సింహాచలం ఆలయంలో పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మహిళా కానిస్టేబుల్స్‌తో మాట్లాడి, వారి యోగక్షేమాలను హోంమంత్రి అనిత అడిగి తెలుసుకున్నారు.

## జన్మన్ ఇళ్ల యూనిట్ విలువ పెంచాలని డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

మేరకు కేంద్ర ప్రభుత్వం ఇళ్ల యూనిట్ విలువను ఐదు లక్షల రూపాయలకు పెంచి విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆదిమ జాతి గిరిజనులందరికి జన్మన్ వికాస్ యోజన పథకం కింద ఇల్లులు మంజూరు చేయాలని ఆయన కోరారు.సామాజిక కారణాల వల్ల తిరస్కరించిన ఆదిమ జాతి గిరిజనులను అర్హులుగా గుర్తించి కొత్తగా ఇల్లులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జన్మన్ వికాస్ యోజన పథకం ఇల్ల యూనిట్ విలువ పెంచాలని, అర్హులైన ఆదిమ జాతి గిరిజనులందరికి పిల్లులు మంజూరు చేయాలని కోరుతూ పాలకులు అధికారులకు ఇటీవల కాలంలో వినతి పత్రాలు సమర్పించినట్టు చిన్నబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లబ్దిదారులు మూర్తి, ప్రేమ్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నిబంధనలు పాటించాలి.

### పలాస ఎం.వి.ఐ శ్రీనివాసరావు.

పలాస, జనవరి 20, మేజర్ న్యూస్



ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు కోరారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా సోమవారం పలాస మొగిలిపాడు జాతీయ రహదారి వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతుంటారని అటువంటి వారు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రమాదాలు సంభవిస్తూ మృతి చెందుతున్నారని అన్నారు.చాలామంది నిర్లక్ష్యంగా వాహనాలు నడపడంతో పాటు శిరస్త్రాణం (హెల్మెట్) ధరించకపోవడం,మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు.పోలీసులు,రవాణా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ వాహనదారులలో మార్పు రాకపోవడం విచారకరమని అన్నారు.రహదారి భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు తమ కుటుంబ సభ్యులు వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటారు అన్న విషయాన్ని గుర్తించుకోవాలని కోరారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కు కోల్పోతే కుటుంబం మొత్తం వీధిన పడే పరిస్థితి వస్తుందని కనుక ద్విచక్ర వాహన చోదకులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు పాటిస్తూ, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని శ్రీనివాసరావు కోరారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మునగపాకలో ఉచిత పశువైద్య శిబిరం

మునగపాక జనవరి 20 మేజర్ న్యూస్



మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో సోమవారం పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు,. దీనిలో భాగంగా పాడిపశువులకు పాల పరీక్షలు,రక్త పరీక్షలు ,పేడ పరీక్షలు నిర్వహించడం జరిగింది .అలాగే ప్రతి పశువుకు ఉచితంగా నట్టల నివారణ మందులను ఇవ్వడం జరిగింది. శిబిరం ను ఉద్దేశించి పశువైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అజొల్లా వాడకం వలన వెన్న శాతం పెరుగుతుందని ,అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్ని వినియోగించుకోవాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో ముసలి తల్లి మూల సంఘం సభ్యులు వేగి కృష్ణ, దాడి ముసలి నాయుడు, పోలమర శెట్టి అప్పలనాయుడు, మారిశెట్టి అప్పలనాయుడు, ఆడారి గంగు నాయుడు, వెలగా దుర్గ నాయుడు , దాడి వెంకటి, వేగి శివ, పెంటకోట అప్పలనాయుడు, ఆడారి కోటిబాబు పలువురు రైతులు పాల్గొన్నారు,

## ఈ నెల 25న గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



అనకాపల్లి, జనవరి 20, మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్రకి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఈనెల 25న శనివారం నాడు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు తెలియజేశారు. శ్రీ గౌరీ పరమేశ్వరి కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22వ తారీఖున బుధవారం ఆలయం వద్ద శ్రీ గౌరీ పరమేశ్వరుల వార్షిక కల్యాణం, అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు భారీ సారి ఊరేగింపు జరుగుతుందని తెలియజేశారు. ఈ ఏడాది సుమారు 37 భారీ స్టేజ్ ప్రోగ్రాములు, 10 నేల వేషాలు, కలకత్తా వారిచే భారీ విద్యుత్ అలంకరణ, మందుగుండు సీతారామయ్యచే భారీ బాణసంచా హంగామా, మళ్ల జగన్నాథ్ కల్యాణ మండపంలో గురువారం ఉచిత మెడికల్ క్యాంపు జరుగుతుందని, పండగ రోజు భక్తులు సహాయ సహకారాలతో ఉచిత ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీనివాసరావు(కార్యదర్శి), కొణతాల నూక మహాలక్ష్మినాయుడు (కోశాధికారి), కొణతాల ప్రసాద్ (ఉపాధ్యక్షులు), పి.వి.రమణ (కన్వీనర్), పి.వి. సత్యనారాయణ (ఉప కోశాధికారి), ఉత్సవ నిర్వాహకులు గండేపల్లి మురళి, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, ఎల్లపు వాసు, మద్దాల రాజు, కొణతాల లోకేష్, బుద్ధ తేజ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే.. మళ్ళీ ప్రారంభం..!

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్త యింది. మిగిలిన చోట్ల సర్వే కోసం.. కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అధికారులు 200 నుంచి 250 ఎకరాలను ఒక బ్లాక్ గా విభజించారు. గ్రామాల్లోని వ్యవసాయ భూముల విస్తీర్ణాన్ని బట్టి సర్వే కోసం మూడు, నాలుగు బృందాల్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ఏ వినతుల వెల్లువ..ఇంతకుముందు రీ సర్వే జరిగిన గ్రామాల్లో పలు సమస్యలు వచ్చాయి. దీనికి సంబంధించి రైతుల నుంచి కూటమి ప్రభుత్వానికి వినతులు/ ఫిర్యాదులు అందాయి. వీటిలో కొన్ని విన తుల్ని పరిష్కరించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలి పాయి. సర్వే నంబరు స్థానంలో ఎల్పీఎం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్)తో భూ హక్కు పత్రాల్ని వైకాపా పాలనలో అందించారు. పక్కపక్కనే ఉన్న నలుగు రైదుగురు రైతులకు కలిపి వాటిని ఇచ్చారు. భూ హక్కు పత్రాల్లో ప్రస్తుత యజమాని పేరు కాకుండా పాత వారి పేర్లను ముద్రించారు. ఆధార్, ఫోన్ నంబర్లనూ మార్చేశారు. కొన్ని పత్రాల్లో భూముల స్వరూపం మారింది. వీటిపై అందిన అభ్యర్థనల్ని పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం ఆ మేరకు జాగ్రత్తలు తీసుకుంటోంది.రీ సర్వే జరిగే గ్రామాలకు కొందరిని డిప్యుటే షన్ పై పంపుతున్నారు. వీరికి తోడుగా గ్రామ సర్వేయర్, వీఆర్వోతో కలిపి ఏర్పాటుచేసిన ద్విసభ్య బృందమూ పనిచేస్తోంది. సర్వే సమయంలో సంబంధిత భూముల యజమానులు అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం పంపుతారు. వారికి అనుకూల తేదీల్లోనే కొలతలు చేపట్టేలా చూస్తున్నారు. ప్రతి పొలానికీ సర్వే రాళ్లు అవసరంలేదనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉంది. రాళ్లను గ్రామ సరిహద్దుల్లో మాత్రమే నాటనున్నారు.

## అప్పన్న స్వామి సన్నిధిలో హెూం మంత్రి అనిత

(మొదటి పేజీ తరువాయి)



ప్రజలకు అప్పన్నస్వామి వారి అనుగ్రహం ఉండాలని స్వామి వారిని ప్రార్థించానన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు నిధులు కేటాయించడం శుభపరిణామమన్నారు. గత ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ పరిస్థితి అయోమయంగా ఉండేద న్నారు. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం బాధ్యతయుతంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఏపీ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేశారని అన్నారు. గత ప్రభుత్వంలో విజయసాయిరెడ్డి స్టీల్ ప్లాంట్ పేరుతో పాదయాత్ర చేశారని.. వైసీపీ పాలనలో ప్లాంట్ కోసం ఆఖరి రోజు కూడా రాజీనామాలు చేశారని విమర్శించారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన వేరు.. జగన్ ఢిల్లీ పర్యటన వేరన్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్ళిన ప్రతీసారి కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఉమ్మిడి విశాఖ జిల్లాలోనే పరిశ్రమలు వస్తున్నాయన్నారు. గతంలో దావోస్ పర్యటన అంటే మంత్రులు చలి అనేవారని.. ఇప్పుడు దావోస్ పర్యటనతో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు. దిశ చట్టం పేరుతో బూచి చూపించారని, ఇప్పుడు పోలీసులు కేసులు త్వరగా పరిష్కరిస్తున్నారన్నారు. ఖైదీలకు కూడా శిక్షలు త్వరగా పడుతున్నాయన్నారు. ప్రస్తుతం పోలీసులు వినూత్నంగా ఆలోచన చేస్తున్నారని.. ప్రజల దగ్గరికే పోలీసులు వెళ్ళి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.

## 12 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక




అనంతరం జనవరి 20 మేజర్ న్యూస్

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12వ సంవత్సరం లో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి. వీరికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను అతిథులు గా పిలిచి వారిని సత్కరించుకున్నారు. 12 సంవత్సరాలు తరువాత కలవటంతో వారి పాత జ్ఞాపకాలని నెమరువేసుకున్నారు. ఈ సందర్భం గా పూర్వ విద్యార్థులు అందరు తమ తోటి స్నేహితుడు అయినటువంటి ధనియాల సాయి రాష్ట్రీయ సేవా యోజన NSS లో 2019-20 సంవత్సరానికి గాను రాష్ట్రపతి అవార్డు అందుకున్న సందర్భంగా సాయిని వారి గురువుల సమక్షంలో సాలువాతో సత్కరించారు. అనంతరం ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు అనంతరం బరువెక్కిన హృదయముతో మళ్లీ కలుద్దాం నేస్తమా అంటూ ఎవరు స్వగ్రామాలకు వారు బయలుదేరారు

## పెదముషిడివాడలో పశు వైద్య శిబిరం



పరవాడ జనవరి 20 మేజర్ న్యూస్

రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలు ను పశు వుల యజమానులు ఉపయోగించుకోవాలని పశు సంవర్ధక శాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి సోమవారం మండలంలో గల పెద ముషిడివాడలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో 390 పశువులకు నట్టలు నివారణకు మందులు ఇవ్వడం,వ్యాధి నిరోధక టీకాలు వేయడం,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి,డా.సురేష్ కుమార్,డా.అశ్విని ప్రపుల్లా,డా. రవికుమార్,డా.జగన్,పశు సంవర్ధక శాఖ సహాయకులు బాలాజీ,భాస్కర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు



పరవాడ, జనవరి 20, మేజర్ న్యూస్ :

పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలను జనవరి 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఏడివై రామకృష్ణ తెలిపారు. సోమవారం పరవాడ మండలంలో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న విషయమై ప్రత్యేకంగా తయారు చేసిన గోడపత్రిక ను పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ పశువుల యజమానులు ఈ వైద్య శిబిరాలను ఉపయోగించుకుని తమ పశువులకు తగిన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు ఉపయోగపడతాయని అన్నారు పశువైద్య సిబ్బంది గ్రామాల్లో పశువులకు కావలసిన వైద్య సహాయాన్ని తప్పనిసరిగా అందించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మండలంలో గల పశు వైద్యులు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జలంత్రకోట వద్ద ప్రమాదం: ఒకరు మృతి




కంచిలి, జనవరి 20:( మేజర్ న్యూస్).

కంచిలి మండలం జలంతర కోట కూడలి సమీప జాతీయ రహదారిపై సోమవారం, ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారును లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, మరో వ్యక్తి ప్రమాద సంఘటన ప్రాంతంలో మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి బారువాక చెందిన హరీష్ కుమార్ పాణిగ్రహిగా గుర్తించారు. గాయపడిన అనిల్ కుమార్ పాణిగ్రాహిని ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న 103 3 జాతీయ హైవే అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### కాలుష్య రహిత నగరంగా

## విశాఖను తీర్చిదిద్దుదాం

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, జనవరి 20: మేజర్ న్యూస్

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రజలందరూ సహకరించాలని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

### ఉచిత పశు వైద్య శిబిరాలను

## రైతులు వినియోగించుకోవాలి.

**ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ప్రారంభించిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి.**





గుమ్మలక్ష్మీపురం, జనవరి 20. (మేజర్ న్యూస్).

రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో రైతులు వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం, లక్కగూడ గ్రామంలో సోమవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఈ నెల 20 నుండి 31 వరకు నిర్వహిస్తుందని, పశువైద్యులు రైతుల వద్దకే వచ్చి పశువులకు, మేకలకు వైద్యం అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పశు, గొర్రెల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జె.డి మన్మధ రావు, స్థానిక సర్పంచ్ సూర్యారావు, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, తెదేపా నాయకురాలు కడ్రక కళావతి, పశు వైద్యాధికారి లక్ష్మణరావు, పశు వైద్య సిబ్బంది భూషణ్, రాజేష్, మన్మధ, పశు సంవర్ధకశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వినతికీ పరిష్కారం చూపించాలి

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్




విజయనగరం బ్యూరో, జనవరి 20, మేజర్ న్యూస్ :

ప్రజా వినతుల పరిష్కార వేదికలో వచ్చే వినతికి పరిష్కారం చూపాల్సిందేనని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వినతుల పరిష్కారం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి వినతిని ఏవిధంగా పరిష్కరించారనే అంశంపై మూడు దశల్లో తనిఖీ వుంటుందన్నారు. ఆయా తనిఖీ సందర్భంగా వినతిని అర్జీదారు సంతృప్తిచెందే రీతిలో పరిష్కరించలేదని నిర్ధారణ జరిగితే ఆ వినతిని మళ్లీ తెరచి సంతృప్తికర పరిష్కారం చూపించాల్సి వుంటుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, డి.ఆర్.ఓ. శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ కీర్తితో కలసి వినతుల స్వీకరణ చేపట్టారు. యీ సందర్భంగా వినతుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్షించారు. ప్రజావినతుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేసి వాటిని పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారంపై 183 వినతులు అందాయి. రెవిన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై 109, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 40, డి.ఆర్.డి.ఏ.కు సంబంధించి 11, మునిసిపల్ శాఖకు 7, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు 6, గ్రామవార్డు సచివాలయాల శాఖకు 4, పాఠశాల విద్య, గృహనిర్మాణ శాఖలకు 2 చొప్పున వినతులు అందాయి. ఈ సందర్భంగా వినతుల పరిష్కారం కోసం ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా తీసుకున్న చర్యలపై జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ అధికారులతో సమీక్షించారు. సక్రమంగా పరిష్కారం కానట్లు ఆడిట్‌లో నిర్ధారించిన వినతులపై ఆయా శాఖల జిల్లా అధికారులను జె.సి. వివరణ అడిగారు. వాటిని మరింత మెరుగైన రీతిలో పరిష్కరించాలని, అవసరమైతే అర్జీలు అందజేసిన వారితో మాట్లాడాలని సూచించారు.

**21న జిల్లా ఇన్ ఛార్జి మంత్రి వంగలపూడి అనిత సమీక్ష**

జిల్లా ఇన్ ఛార్జి మంత్రి, రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత మంగళవారం జిల్లాకు వస్తున్నట్టు జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. ఇన్ ఛార్జి మంత్రి మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో పలు శాఖలపై సమీక్షించనున్నట్టు కలెక్టర్ చెప్పారు. రోడ్లు భవనా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గుంతలు లేని రహదారుల కార్యక్రమం ప్రగతి, ఉపాధిహామీ, పంచాయతీరాజ్, రెవిన్యూ సదస్సులు తదితర అంశాలపై మంత్రి సమీక్షిస్తారని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా యీ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

### "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి



సీతానగరం /పార్వతీపురం జనవరి 20 మేజర్ న్యూస్........

మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ డా., ఓ.దిలీప్ కిరణ్ జిల్లా పోలీస్ కార్యాలంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 05 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటుగా ఎస్సై ఫ్రకృద్దీన్ . సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన ఉప కలెక్టర్



పాడేరు, జనవరి 20: మేజర్ న్యూస్

గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్ గా బదిలీ పై జిల్లాకు వచ్చిన వి.ఎస్. లోకేశ్వరరావు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. గతంలో ప్రకాశం జిల్లా ఒంగోలు లో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారిగా పని చేసిన లోకేస్వర రావు ఇటీవల జరిగిన బదిలీలలో జిల్లాకు కేటాయించబడిన విషయం విదితమే. ప్రస్తుతం విశాఖపట్నంలో జరుగుతున్న జోనల్ స్థాయి విద్యాశాఖ సమావేశం మరియు పాటశాల విద్య బలోపేత0పై జరుగుతున్న వర్క్ షాప్ కు హాజరైన ఎస్డిసి అదే సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ ను కలిసి పూల మొక్కను అందజేశారు.

## కుష్టు వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్యం అందించండి

### జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ



పాడేరు జనవరి 20: మేజర్‌న్యూస్

కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో కుష్టు వ్యాధి నిర్మూలనా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 20 వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం జరుగుతుందన్నారు. సమగ్రమైన సర్వే చేసి కుష్టు వ్యాధితో బాధపడే వారిని వ్యాధి లక్షణాలను గుర్తించి వైద్యం అందించాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలను ఆయన వివరించారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండటం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించక పోవడం, తెలియకుండానే చేతులు, కాళ్ల బొబ్బలు రావడం వంటి లక్షణాలు కలిగి ఉంటారని చెప్పారు. ఆరోగ్య సిబ్బంది సర్వేకు వచ్చిన పుడు సహకరించి వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు. వ్యాధి లక్షణాలు ఉంటే ఆరోగ్య కార్యకర్తలు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జామాల్ భాషా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎక్సలెంట్ యూత్ ఆర్థిక సాయం



నెల్లిమర్ల, జనవరి 20, మేజర్ న్యూస్

నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో ఎక్సలెంట్ యూత్ సభ్యులు తన ఉదారత చాటుకున్నారు. గ్రామానికి చెందిన పొన్నాడ భవాని ఆదివారం జరిగిన రోడ్డు యాక్సెంట్ లో బ్రెయిన్ కి బలమైన గాయమైంది. వైద్యులు బ్రెయిన్ కి ఆపరేషన్ చేయడానికి రూ.10 లక్షలు వరకూ ఖర్చు అవుతుందని సూచించారు. దీంతో గ్రామంలోని ఎక్సలెంట్ యూత్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ.53 వేలు సోమవారం ఆర్థిక సాయమందించారు. ఆర్థిక సాయమందించిన వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్యానికి దాతలు సహకారమందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

### ఉచిత పశు వైద్య శిబిరాలను

## సద్వినియోగం చేసుకోవాలి

**మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు**

**మరుపెంటలో పశు వైద్య శిబిర మును ప్రారంభించిన ఎంపీపీ రామారావు**

**పాల్గొన్న సర్పంచ్ ఉరిటి నిర్మల, డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ లు**

గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్:



మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరమును సోమవారం మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో ప్రారంభించారు. ఈసంద ర్భంగా పశు వైద్య శిబిరమును ప్రారంభించిన అనంతరం ఎంపీపీ రామారావు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచా యతీ సర్పంచ్ ఉరిటి నిర్మల మాట్లా డుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నా రు. ఈమేరకు రైతులు తమ పశు వులకు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఈనెల 31వతేదీ వరకు ఉచిత పశు వైద్య శిబిరాలను ఆయా గ్రామాల్లో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఉచిత పశు వైద్య శిబిరాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సురేష్ కుమార్ కోరారు. ఈకార్యక్ర మంలో పశువైద్య సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## చిన్న శ్రీనుకు అభినందనలు తెలిపిన జడ్పీవైస్ బాపూజీనాయుడు

**భీమిలి వైసీపీ ఇన్చార్జిగా చిన్నశ్రీనును నియమించిన వైసీపీ అధిష్టానం**

**భీమిలి నియోజకవర్గం ఇన్చార్జిగా నియామకం పట్ల పలువురు హర్షం**

**పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బాపూజీ నాయుడు**

గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్:



భీమిలి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్తగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను)ను నియమించడం పట్ల ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త బాధ్యతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిన్నశ్రీనుకు బాధ్యతలు అప్పజెప్పిన నేపథ్యంలో పుష్పగుచ్ఛాలు అంద జేసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి భీమిలి నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించారని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గం సమన్వయకర్తగా చిన్న శ్రీనును నియమించడం పట్ల రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), నాగూరు సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మి నాయుడు, కేతిరెడ్డి అచ్యుత రావు, రావివలస ఉప సర్పంచ్ గుంట్రెడ్డి పద్మావతి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# 33వ వార్డులో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్.

## మంచినీటి పైపులైన్లు డ్రైనేజీ లలో కలవకుండా జాగ్రత్తలు చేపట్టండి -జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్



**విశాఖపట్నం జనవరి 20: మేజర్ న్యూస్**

మంచినీటి పైపులైన్స్ డ్రైనేజీలలో కలవకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 33వ వార్డు పరిధిలోని నీలమ్మ వేపచెట్టు, వెంకటేశ్వర మెట్ట, గోవింద రోడ్డు, కుమ్మర వీధి, టర్నర్ చౌల్ట్రీ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ మరియు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మితో కలిసి పర్యటించారు. వార్డులోని పలు ప్రధాన సమస్యలైన తాగునీటి పైప్లైన్లు లీకేజీలు అధికంగా ఉన్నందున అవి భూగర్భ డ్రైనేజీ లో కలుస్తున్నాయని, కాలువలలో వ్యర్ధాలు పేరుకు పోవడం, డ్రైనేజీలపై కల్వర్టు మరమ్మత్తులు, కుమ్మరి వీధిలోని సచివాలయాన్ని కమ్యూనిటీ హాల్ గా మార్పు చేసే ప్రతిపాదన మొదలైన సమస్యలను వార్డు కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ భూగర్భ డ్రైనేజీలో మంచినీటి పైపులైన్లు కలవకుండా వెంటనే ప్రతి పైపులైను క్షుణ్ణంగా పరిశీలించి సరిచేయాలని, కాలువలలో మ్యాన్ హెూల్స్ నందు వ్యర్థాలను వెంటనే తొలగించాలని, కాలువపై మరమ్మత్తులతో ఉన్న కల్వర్టులను సరిచేయాలని, వీధి మధ్య రోడ్ల నందు తాగునీటి వాల్స్ ప్రమాదకరంగా ఉన్నాయని వాటి వలన ఎవరికి ప్రమాదం జరగకుండా రోడ్డుకు అంతరభాగం లో ఉండే విధంగా సరి చేయాలని, కుమ్మరవీధి సచివాలయాన్ని కమ్యూనిటీ హాలుగా మార్పుకు పరిశీలన జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గోవింద రోడ్డు ప్రాంతంలో తాగునీటి పైప్ లైన్ లీక్ లను గుర్తించి పై అధికారులకు సమాచారం ఇవ్వకపోవడంపై వార్డు ఎమినిటీ కార్యదర్శి పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే పైపులైన్ల లీకులకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నివాస భవనాల మధ్యలో శిధిలా వ్యవస్థలో ఉన్న పురాతన భవనాన్ని తొలగించేందుకు ఆ భవన యజమానికి నోటీసులు ఇచ్చి భవనాన్ని వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని, వారు స్పందించని యెడల ఆ భవనాన్ని జీవీఎంసీ అధికారులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రతిరోజు వార్డులో తాగునీరు ఒకే సమయానికి సరఫరా లేకపోవడం పై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఒక నిర్ణీత సమయానికి తాగునీరు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీధుల్లో పుష్ కార్టు ద్వారా చెత్తను తీసుకు వస్తున్న పారిశుధ్య కార్మికురాలను గమనించి వ్యర్ధాలతో పుష్ కార్ట్ బరువు ఎంత ఉంటుందని ఆరా తీశారు పుష్ కార్ట్ కు బదులుగా తేలికపాటి వీల్స్ తో కూడిన పెద్ద బిన్నులను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఎంజీఎం స్కూల్ ప్రక్కన ప్రతిపాదించిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమీషనరు ఆదేశించారు. అనంతరం టర్నర్ చౌల్ట్రీ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించి రోజులో ఎంతమంది అన్నా క్యాంటీన్ ను వినియోగించుకుంటున్నారని ఆరా తీశారు. పూటకు 500 మందికి పైన భోజనం ఏర్పాట్లు చేస్తున్నామని కొంత మందికి భోజనం అందడం లేదని నిర్వహకులు తెలుపగా ఏ ఒక్కరు వెనుతిరిగి వెళ్లకూడదని, అలా రోజుకు ఎంతమందికి భోజనం అందలేదో గుర్తించి ఆ సంఖ్యను పెంచి వారికి కూడా భోజనం ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు అన్న క్యాంటీన్లను పరిశీలించాలని ఇంచార్జ్ జోనల్ కమిషనర్ డాక్టర్ కృష్ణంరాజును ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.వి.ఎన్.నరేష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, శ్రీధర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు వెంకటేశ్వరరావు, సహాయక ఇంజనీర్ విల్సన్, శానిటరీ సూపర్ వైజరు కిషోర్, జనసేన పార్టీ నాయకులు బీసెట్టి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీహెచ్ఎలను బలిపశువులను చేయవద్దు.

### కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడాకుల చిన్నారావు.



**గుమ్మలక్ష్మీపురం, జనవరి 20. (మేజర్ న్యూస్).**

మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(ఎంపీహెచ్ఎ) నోటిఫికేషన్ 2002 వివాదంలో జీఓ 1207 ద్వారా ఒప్పంద ప్రాతిపదికన చేరిన వారిని విధుల నుంచి తప్పించాలని ప్రజారోగ్య శాఖను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశించటం మేరకు సంబంధిత ఉద్యోగులు రోడ్డున పడ్డారని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడాకుల చిన్నారావు ఆందోళన వెళ్ళిబుచ్చారు. ఈమేరకు సోమవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో విలేకర్లతో మాట్లాడుతూ, గడచిన 22 ఏళ్లుగా పనిచేస్తున్న వీరికి 2002 నోటిఫికేషన్ నియామకాల వివాదంపై ఇటీవల తెలంగాణా హై కోర్టు ఉత్తర్వులకనుగుణంగా ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపీహెచ్ఎ ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించటం మూలంగా వీరు, వీరిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు దుస్థితి చీకటిమయమౌతోందని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ 1207 జీవో ద్వారా విధుల్లో ఉన్న వారిని తప్పించాలన్న తాజా ఉత్తర్వుల మేరకు 1,207 మందిలో తెలంగాణాల్లో 253 మంది, ఏపీలో 954 మంది ఎంపీహెచ్ఎలుగా పనిచేస్తుండగా, వీరికిచ్చిన నియామక ఉత్తర్వుల ఆధారంగా మెమోల జారీతో మరో 600 మంది ఉద్యోగాలు పొందినట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ గణాంకాలు వెల్లడిచేస్తున్నాయని అన్నారు. ఈ ఉద్యోగాల అర్హతల వివాదానికి సంబంధించి సుధీర్ఘ విచారణ అనంతరం సీనియార్టిటీ ప్రాతిపదికన ప్రభుత్వం పునర్నియామకం చేయడం తగదని, తమ తీర్పు అంతిమమని తెలంగాణా హై కోర్టు పేర్కొనటం మూలానా ఇప్పుడు వీరందరి పరిస్థితి గందరగోళంగా తాయారైందని ఆయన పేర్కొన్నారు. రాతపరీక్షల ఆధారంగా, మెరిట్ జాబితాల ప్రకారమే ఎంపీహెచ్ఎలుగా విధుల్లో చేరామని,ఇన్నేళ్లుగా విధి నిర్వహణలో ఉన్న మమ్మల్ని అధికారుల అనాలోచిత నిర్ణయాలతో తమను బలి పశువులను చేయొద్దని సంబంధిత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికారులు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## సారిపల్లిలో 'అఖండనామ సప్త సప్తాహం' ప్రారంభం

### 49 రోజులు కొనసాగనున్న శివ పంచాక్షరీ మహా మంత్ర కార్యక్రమం



**నెల్లిమర్ల, జనవరి 20, మేజర్ న్యూస్:**

మండలంలోని సారిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంలో 'శివ పంచాక్షరీ మహా మంత్ర' అఖండనామ సప్త సప్తాహం ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన కార్యక్రమం మార్చి 8 వరకు 49 రోజుల పాటు కొనసాగనుంది. ప్రతి సోమవారం, మాస శివరాత్రి పర్వదినాన ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 6.30 నుంచి 11 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజూ ప్రత్యేక అభిషేకాలు జరిపిస్తామన్నారు. మార్చి 9వ తేదీన పూర్ణాహుతి కార్యక్రమంతో సప్తాహం పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కమిటీ అధ్యక్షుడు కిలారి శివాజీ పిలుపునిచ్చారు.

## పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

### టిడిపి మండల అధ్యక్షులు భావన దుర్యోధన.

**పలాస, జనవరి 20, మేజర్ న్యూస్**




పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మందస మండల అధ్యక్షులు భావన దుర్యోధన కోరారు.పలాస నియోజకవర్గం మందస మండలం బాలిగాం గ్రామంలో సోమవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు వ్యాక్సిన్ లను వేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసిందని ప్రతీ రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పశువైద్య శిబిరాలు జనవరి 30 వ తేదీ వరకు ప్రతీ పంచాయతీ లో రెండు బృందాలు గా ఏర్పడి వ్యాక్సిన్ లు వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతి,అసిస్టెంట్లు దేవేంద్ర,మురళి మరియు రైతులు పాల్గొన్నారు.

## సుద్దాల అశోక్ తేజకు వేటూరి చతుర్దశ పురస్కారం



**పాయకరావుపేట జనవరి 20 మేజర్ న్యూస్.**

తెలుగు సినిమా పాటల రచయిత, తెలుగు సాహిత్యకారుడు, సుమారు 2000కి పైగా సినిమాల్లో 3000 పైచిలుకు పాటలు వ్రాసిన సుద్దాల అశోక్ తేజ కు చతుర్దశ (14వ) వేటూరి పురస్కారాన్ని అందజేయనున్నట్లు వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక కార్యదర్శి కె.ఆర్. జె. శర్మ, శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు.ఈ నెల 29న వేటూరి జయంతి సందర్భంగా తుని, చిట్టూరి మెట్రోలో చతుర్దశ పురస్కారాన్ని అందించనున్నామని వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల హాజరవుతున్నారని,ఇప్పటివరకు సినీ మరియు సాహితీ రంగంలో 13 మంది ప్రముఖులకు వేటూరి సాహితీ పీఠం ద్వారా పురస్కారాలు అందచేశామని వారు తెలిపారు.ఈ సాహితీ పీఠానికి శాశ్వత గౌరవ అధ్యక్షుడిగా సినీనటుడు తనికెళ్ల భరణి,వ్యవస్థాపక అధ్యక్షులుగా చక్కా సూర్యనారాయణ,అధ్యక్షులుగా సీహెచ్.వి.కె.నరసింహారావు వ్యవహరిస్తున్నారు.

## పలు గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మాణం

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడి

### తక్షణమే గ్రామపంచాయతీ తీర్మానాలు అందజేయాలి... ఎంపీడీవో పైడితల్లి

### సచివాలయాలు లేని చోట పంచాయతీ భవనాలు నిర్మాణం



**గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు పక్కా భవ నాలను నిర్మాణం చేపట్టడం జరుగు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో సోమవారం స్థానిక విలేక రులతో మాట్లాడారు. గ్రామ సచివాల యాలు లేని చోట గ్రామ పంచాయ తీలకు పక్కా భవనాలు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఉత్త ర్వులు అందాయని పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామపంచాయతీల్లో పంచా యతీ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మాణం నిమిత్తం గ్రామ పంచాయతీల నుండి అవసరమైన తీర్మానాలను తక్షణమే గ్రామ పంచా యతీ కార్యదర్శులు అందజేయాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి వెల్లడిం చారు. బురదవెంకటాపురం, మరు పెంట, కొత్తపల్లి, చిలకాం, లఖనా పురం, దళాయివలస, కొంకడివరం, పెదగుడబ, గ్రామపంచాయతీల్లో పక్కా భవనాలను నిర్మాణం చేపట్ట డం జరుగుతుందన్నారు. పక్కా భవనాల నిర్మాణంకు అవసరమైన స్థలమును రెవెన్యూ అధికారులు ద్వారా సేకరించడం జరుగుతుందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## ఐటితో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు.!

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివియస్ అరుణ.!



**మెరకముడిదాం జనవరి 20 మేజర్ న్యూస్.**

ప్రస్తుతం నడుస్తున్న టెక్నాలజీ యుగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంత గానో ఉపయోగ పడుతుందని, సాంకేతిక సమాచారాన్ని పొందు పరచే ఐటి రంగం లో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి వి యస్ అరుణ అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కు రితిక ఫొటో స్టూడియో సాధన నెట్ సెంటర్ లో ఇంటర్నషిప్ లో 10 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిందన్నారు. ఇందులో భాగంగా వర్కింగ్ స్టిల్స్,లో పరిజ్ఞానం పొందుటకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించుటలో లో భాగంగా ఈ సోమవారం ఐసీఎ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ పైడి.కార్తీక్, ఒకేషనల్ ట్రైనర్ పైడి.రమా కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోవముఠాలో ఘనంగా పిల్లి పండగ సంబరాలు.



**గుమ్మలక్ష్మీపురం, జనవరి 20, (మేజర్ న్యూస్).**

గుమ్మ లక్ష్మీపురం మండలంలో గల లోవముఠా గిరిజన కొండ దొర కులానికి చెందిన, విశ్వనాధపురం, లోవలక్ష్మీపురం, బుడ్డెమ్మఖర్జ, దొరజమ్ము, గ్రామాల్లో సోమవారం పిల్లి పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గిరిజన కులాల్లో కొండదొర కులానికి ఈ పిల్లి పండగ ఆచార సాంప్రదాయం పూర్వికల నుండి ఉందని అన్నారు.అదే విధంగా గిరిజన సంప్రదాయ ఆచారం ప్రకారం, కంది కొత్త పండుగ మా గిరిజనులకు ఎంత ముఖ్యమో, ఈ పిల్లి పండగ కూడా గిరిజన కొండ దొర కులానికి అంతే ముఖ్యమని అన్నారు. కంది కొత్త పండుగకు, సతరమ్మ, గొడ్డలమ్మ, జాకరమ్మ అనే కొండ దేవతలను కొలుసుకుంటూ బోగా భాగ్యలతో సంబరాలు చేస్తామో అదేవిధంగా ఈ పిల్లి పండుగకు కూడా పంట నొద్దలు, వేటనొద్దలు అనే అడవిదేవతలను కొలుసుకుంటూ, బోగా భాగ్యలతో సంబరాలు చేస్తామని అన్నారు. ఈ పిల్లి పండగ సంక్రాంతి పండుగ అనంతరం వారం రోజులు తరువాత జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వంధపురం గ్రామ పెద్దలు ఎర్రపుదొర, చిన్నప్పుదొర,ఎజ్జిరాలు గౌరమ్మ, ఏకాసి పాడి సింహాచలం, పాడి సుదర్శనరావు, పాడి ప్రసాదరావు, పాడి నారాయణ రావు, మల్లెడ నాగేశ్వరావు,రామన్న దొర, తవిటి నాయుడు, రౌతు, జుగ్గు, సంతు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మధు

### విజయవాడ బిసి భవన్ లో ప్రమాణస్వీకారం చేసిన అక్కేన

### అక్కేన ప్రమాణ స్వీకారంలో పాల్గొ న్న పలువురు టిడిపి నాయకులు



**గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్:**

రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా సోమవారం అక్కేన మధు సూదనరావు ప్రమాణ స్వీకారం చేశా రు. ఈమేరకు విజయవాడలోని బి సి భవన్ లో సంబంధిత అధికారులు రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరి యు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అక్కేన మధుసూదనరావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామా నికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, అదే విధంగా ప్రస్తుతం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహి స్తున్న అక్కేన మధుసూదనరావుకు ఇటీవల తెలుగుదేశం పార్టీ అధిష్టా నం ఇటీవల రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కట్టబెట్టింది. కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మధుసూదనరావు బాధ్యతలు స్వీక రించిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి తవిటి నాయుడు (రాంబాబు), కోట భరత్ కుమార్ (సుమన్),ముదిలి బాబు విజయవాంకుశం, యడ్ల శ్రీనువాస రావు, అంబటి రామకృష్ణ, తదిత రులు అభినందనలు తెలియజేశా రు.

## ఒకేషనల్ కోర్సులుతో ఉపాధి అవకాశాలు.!
### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి యస్ అరుణ.!




మెరకముడిదాం జనవరి 20 మేజర్ న్యూస్.

ఒకేషనల్ వృత్తి విద్యాకోర్సులు తో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి యస్ అరుణ తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కు ఆటో మోటివ్ రంగంలో లో సంక్రాంతి సెలవుల్లో 10 రోజులు పాటు పరమేశ్వర ట్రాక్టర్ మ్యారేజ్ లో ఇంటర్న్ షిప్ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులు వర్కింగ్ స్కిల్ పెంపొందించేందుకు గాను," యువశక్తి శిక్షానిక్ ఏవమ్ సామూహిక వికాస్ సంస్థ" కంపెనీ సౌజన్యతో పలు రకాల అంశాలపై విద్యార్థులు శిక్షణలు పొందారు. విద్యార్థుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆదర్శ పాఠశాల ఒకేషనల్ కోట్స్ ట్రైనర్ శంకర్రావు ఆధ్వర్యంలో వృత్తి విద్య కోర్సుల్లో అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.
### జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేష్.



గుమ్మలక్ష్మీపురం. జనవరి 20, (మేజర్ న్యూస్).

ప్రకృతి వ్యవసాయ ఉత్పతు లను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కురుపాం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కద్రక మల్లేష్ అన్నారు. సోమవారం గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ అమ్మక కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను స్టాల రూపంలో కూరగాయలు, ఆకుకూరలు దుంపలు, చిరుధాన్యాలు ఉన్న వంకాయలు బెండకాయలు దొండకాయలు కాకరకాయలు చిక్కుడుకాయలు సోత్తి కూర తోటకూర పాలకూర గోంగూర కొత్తిమీర కొర్ర బియ్యం సామ బియ్యం ఉధ బియ్యం అంటూ కొర్రలు పచ్చిమిర్చి కర్ర పెండ్లాం కందమూలం రాగులు చూసి రైతులు పండించిన పంట నేరుగా తన కుటుంబము తినగా మిగిలిన పంటలను తీసుకుని మార్కెంట్ చేయడం చాలా మంచిదన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి రైతు కూడా ముందుకు నడవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలను ప్రజలు తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యంతో కలిగి ఉంటారని, రసాయన ఎరువులు, రసాయన పురుగు మందులు ద్వారా పండించే పంటలను తీసుకోవడం వలన చిన్నపిల్లల నుండి పెద్ద వయసు వరకు అందరు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలు అవుతున్నారన్నారు. ఈ మేరకు ప్రజలు పశు సంపద ఎక్కువగా గిరిజన గ్రామాల్లో పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి కమిడి భూషణ్,ఎం టి నిర్మల దేవి,నీరజా ప్రసాద్, దేవిక తదితరులు ఉన్నారు.

## అనధికార, ఆక్రమణ నిర్మాణాలను ఉపేక్షించబోం



విజయనగరం కార్పొరేషన్ , జనవరి 20 , మేజర్ న్యూస్ :

అనధికార, ఆక్రమణ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పునరుద్ఘాటించారు. ఈరోజు బుంగ వీధిలో రహదారిని ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని తొలగించి వేయాలని ప్రణాళికా సిబ్బందికి ఆదేశించారు. దీంతో ప్రణాళికా సిబ్బంది ఆక్రమిత ప్రాంతానికి వెళ్లి నిర్మాణాలను తొలగించి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను చేపట్టరాదని చాలాసార్లు స్పష్టం చేశామని అయినా కొంతమంది బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని దీనిని ఎట్టి పరిస్థితులను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రహదారులను ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా కట్టిన భవనాలను తొలగించి వేయడంతో నిర్మాణదారులకు నష్టం వాటిల్లుతుందని కావున ముందస్తుగా అన్ని అనుమతులను స్వీకరించి సక్రమ పద్ధతిలో భవన నిర్మాణాలు చేపట్టి కోవాలని సూచించారు.

## కేర్ హాస్పిటల్ లో రోబోటిక్
# సర్జరీ విజయవంతం

ఆరిలోవ, జనవరి20, మేజర్ న్యూస్




ఆంధ్ర ప్రదేశ్ లోనే మొట్టమొదటి సారిగా టోటల్ రోబోటిక్ ప్రాక్టోకోలెక్టమీని సర్జరీ విజయవంతం అయిందని ఆరిలోవ కేర్ ఆసుపత్రి లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్. బిశ్వబసు దాస్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ మాట్లాడుతూ తీవ్రమైన వ్రణోత్పత్తి పెద్దప్రేగు శోథతో బాధపడుతున్న 25 ఏళ్ల చెన్నై అనే యువకుడు కొన్నేళ్లగా బాధపడుతున్నారు. రోగి దీర్ఘకాలిక మల రక్తస్రావం, రక్తహీనత స్టెరాయిడ్లపై ఆధారపడటం వంటి బలహీనపరిచే పరిస్థితితో మూడు సంవత్సరాలు పోరాడారు. దీర్ఘకాలిక చికిత్స రక్తమార్పిడి ఉన్నప్పటికీ, అతని లక్షణాలు కొనసాగాయి, శస్త్రచికిత్స జోక్యం అవసరమేరకు రోబోటిక్ సర్జరీని ప్రభావితం చేస్తూ, ఆరిలోవ కేర్ హాస్పిటల్స్ లోని బృందం ఈ ప్రొసీజర్ ని చేయడం ద్వారా అసాధారణమైన ఘనత, రోగి అతి తక్కువ రికవరీ సమయం, పెద్ద కోతలు లేకుండా మెరుగైన ఫలితాలను సాధించారు. కేర్ హాస్పిటల్స్ అందుతున్న సంరక్షణకు రోగి కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ సి ఓ ఓ మయూఖ్ చౌదురి మాట్లాడుతూ ఈ విధానం సంక్లిష్టమైన శస్త్రచికిత్స సవాళ్లను ఎదుర్కోవడంలో రోబోటిక్ టెక్నాలజీ పరివర్తన సామర్థ్యాలను ప్రదర్శిస్తుంది. వైద్యపరమైన ఆవిష్కరణల సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి, అత్యుత్తమ రోగి ఫలితాలను అందించడానికి మా నిబద్ధతకు ఇది నిదర్శనం. వారి అత్యుత్తమ విజయానికి సర్జన్లు, వైద్య బృందానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్ వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో పనిచేస్తున్న సిబ్బందికి
# తక్షణమే జీవో నెంబర్ 36 అమలు చేయాలి
### న్యాయమైన కోర్కెలు నెరవేర్చకపోతే రాష్ట్ర స్థాయి సమ్మెకు సిద్ధం..

నర్సీపట్నం జనవరి 20 మేజర్ న్యూస్ :




సహకార సంఘంలో పనిచేయుచున్న సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇచ్చిన జీవో నెంబర్ 36 వెంటనే అమలు చేయవలసిందిగా . సహకార సంఘ ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో డిసిసిబి కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. సహకార సంఘ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా జీవోలను అమలుపరచలేదని దానివలన ఎంతో నష్టపోతున్నామని అన్ని పనులు చేయించుకొని ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని సహకార సంఘం ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేస్తామని తేదీ 01-03-2019న జీ. వో నెంబర్ 36 విడుదల చేసింది. గత ఐదు సంవత్సరములుగా ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన ఈ జీవో అమలు చేయలేదు. ఈ జీవో నుఅమలు చేయుటకు. రాష్ట్రస్థాయిలో ఒక కమిటీ మరియు జిల్లాస్థాయిలో ఒక కమిటీని, ప్రభుత్వం వారు నియమించడం జరిగింది కానీ ఈరోజు వరకు జిల్లా స్థాయి కమిటీ వారు ఈ జీవోను అమలు చేయలేదు పైగా ఆ పని చేయండి ఈ పని చేయండి అన్ని పనులు చేయించుకొని చివరకు జీవోను అమలు చేయకుండా ఐదు సంవత్సరాలు కాలక్షేపం చేశారని యూనియన్ నాయకులు తెలిపారు ఆఖరికి కంప్యూటర్ వర్క్ కూడా రాత్రి పగలు మా చేత పనిచేయించారు. కంప్యూటర్ వర్క్ అయిన వెంటనే మీకు సదరు జీవో అమలు చేస్తామని చెప్పారు. కంప్యూటర్ డేటా అప్లోడ్ పూర్తయింది. సదర జీవో అమలు చేయలేదు. కావున తమరు మా యందు దయ ఉంచి ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మీ ద్వారా తెలియజేసి సహకార సిబ్బంది ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ జీవోను అమలు చేస్తారని వినయపూర్వకంగా కోరి ప్రార్థిస్తున్నాం అని అధికారులు కోరారు. మా న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలి తీర్చాలి 36 జీవో వెంటనే అమలు చేయాలి అమలు చేయాలి సొసైటీలు ప్రైవేటీకరణ వద్దు వద్దు వద్దు సంఘాలకు రావలసిన పై డివిడెంట్ వెంటనే చెల్లించాలి చెల్లించాలి అని ఆప్కాబ్, డిసిసిబిలు ప్యాక్స్ ఉద్యోగ జీతాలు భరించాలి భరించాలి అని సంఘాల్లో 2019 నాటికి ఉన్న ఉద్యోగులు అందర్నీ ఉద్యోగ భద్రత కల్పించాలి చట్ట ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలి ప్రభుత్వ ఉద్యోగులు వలె సంఘ ఉద్యోగులకు 62సం వయోపరిమితి పెంపు అమల పరచాలని కార్పొరేట్ సంస్థలకు సంఘాలను బలి కానీ వద్దు రైతుల సంఘాలను ప్రైవేటు వ్యక్తులకు కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టవద్దు . వర్క్ రూల్ పాటిద్దాం మన సహకార సంఘాలు రైతుల సంక్షేమ కొరకు ఏర్పాటు పడ్డాయి కానీ ఇప్పుడున్న పరిస్థితులు కారణంగా సంఘాలు మనుగడ సాగించలేవు అనే ఆందోళన వ్యక్తం అవుతుంది, మన మీద ఆధిపత్యం చలాయిస్తున్న డిపార్ట్మెంట్ ఆప్కాబ్ డిసిసిబి లు కూడా ఎవరికి వారు మనం మీద పెత్తనం చేస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బొడ్డేటి లక్ష్మణరావు. అధ్యక్షులు గొంప రమణ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దాల లోవరాజు. అసోషియేషన్ ప్రెసిడెంట్ యల్లపు లక్ష్మణకుమార్ కోశాధికారిజి బొడ్డేటి జగన్ . కన్వీనర్ ఆర్. వెంకటరావు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మరియు సహకార సంఘాల సీఈవోలు సిబ్బంది పాల్గొన్నారు.




## తిరుపతి లో స్వర్గస్తులైన నాయుడు బాబు దిన కార్యక్రమంలో పాల్గొన్న
# యువనాయకుడు రాజేష్ బాబు

నర్సీపట్నం జనవరి 20 మేజర్ న్యూస్:



టిడిపి నాయకుడు స్వర్గీయ బొడ్డేటి నాయుడు బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కౌన్సిలర్ చింతకాయల రాజేష్ బాబు. తిరుపతి ఘటనలో స్వర్గస్తులైన నాయుడు బాబు దినకార్యక్రమంలో చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడు బాబుకు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు అయ్యన్న కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాజేష్ బాబు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డ్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, రెడ్డి అప్పలనాయుడు, లాలం మురళీకృష్ణ, చిటికెల దశరథ రామ్ తో పాటు పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలు నిర్వీర్యం
### డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ శిరీష.

నర్సీపట్నం జనవరి 20 మేజర్ న్యూస్



మాకవరపాలెం లో కోలా ఈశ్వర్ రావు ఇంటిదగ్గర నుంచి మాంటిస్సోరి స్కూలు వరకు గల డ్రైనేజీ నిర్మాణానికి సర్పంచ్ అల్లంపల్లి శిరీష శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అయ్యన్న అండదండలు ఉండడంతో పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఆమె తెలిపారు ప్రజలు పూర్తిగా సహకరిస్తే గ్రామపంచాయని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె అన్నారు. 15వ ఆర్థిక సంఘము నుండి ఐదు లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని సర్పంచ్ అల్లంపల్లి శిరీష తెలియజేశారు. గత జగన్ ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులు అన్నీ కూడా కరెంటు చార్జీల రూపంలో దాదాపు 50 లక్షల రూపాయలు ప్రభుత్వం జమ చేసుకోవడం జరిగింది. గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యమైన పంచాయతీలు నేడు మరల తిరిగి కూటమి ప్రభుత్వం రాకతో గ్రామ పంచాయతీలు అభివృద్ధి పనులతో కలకలాడుతున్నాయి అని శిరీష అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాల దొర, లాలం రాము . యువ నాయకుడు అల్లంపల్లి వెంకటరమణ ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## బిల్లలవలసలో అదుపులోనే డయేరియా
### డి.ఎం.హెచ్.ఓ. డా.జీవనరాణి

విజయనగరం బ్యూరో, జనవరి 20, మేజర్ న్యూస్ :



బొండపల్లి మండలం బిల్లలవలస గ్రామంలో డయేరియా అదుపులోనే వుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి చెప్పారు. గ్రామ ప్రజల్లో భయాందోళనలు పోగొట్టేందుకు గ్రామంలోనే వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, 24 గంటలూ పనిచేసేలా యీ శిబిరంలో ఇద్దరు వైద్యులు వైద్య సిబ్బందిని నియమించామన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డయేరియా లక్షణాలు వున్న వారిని వైద్య సిబ్బంది గుర్తిస్తున్నారని చెప్పారు. గ్రామంలో రేపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేశామని, గ్రామంలో ప్రతి ఇంటిలో పాట్ క్లోరినేషన్ తో పాటు తాగునీటి వనరుల క్లోరినేషన్ కూడా చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాల మేరకు సోమవారం బిల్లలవలస గ్రామాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. పలువురు గ్రామస్థులతో మాట్లాడి డయేరియా చికిత్సకు అన్ని చర్యలు చేపట్టామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం గ్రామానికి చెందిన ముగ్గురు మాత్రమే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారికి కూడా ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. గ్రామంలో ఈనెల 17వ తేదీ రాత్రి నుంచి కొందరిలో డయేరియా లక్షణాలు కనిపించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారని చెప్పారు. గ్రామంలో ప్రస్తుతం కొత్తగా డయేరియా కేసులు ఏవీ నమోదు కాలేదన్నారు.

## పాచిపెంటలో
## అన్నా క్యాంటీన్ నిర్వహించిన పిన్నింటి

పాచిపెంట, జనవరి 20, మేజర్ న్యూస్:



మండల కేంద్రంలో స్థానిక మీసేవ కూడలి వద్ద సోమవారం అన్నా క్యాంటీన్ ను టిడిపి మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదలుపెట్టారని తెలిపారు. అతని ఆశయాలను ఆలోచనలను పరిగణనలలోకి తీసుకొని మండల కేంద్రాలలో కూడా అన్నా క్యాంటీన్ లను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సుమారు 200 మంది పేదలకు, గిరిజనులకు, రోగులకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. మండల కేంద్రంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేయడం వలన వలన ఎంతోమంది నిరుపేదలకు, అలాగే దూర ప్రాంతాల నుండి రాకపోకలు సాగించే గిరిజనులకు మరియు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న రోగులకు ఎంతో ఉపయోగకరం అవుతుందని పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకల నిర్వహణ
### : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం బ్యూరో, జనవరి 20, మేజర్ న్యూస్ :

జిల్లా కేంద్రంలో జనవరి 26వ తేదీన గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో గణతంత్ర వేడుకలను నిర్వహించనున్నామని, జిల్లా వివిధ రంగాల్లో గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా ఆయా శాఖలు ఏర్పాట్లు చేయాలన్నారు. గణతంత్ర వేడుకల నిర్వహణపై కలెక్టర్ సోమవారం జిల్లా అధికారులతో సమీక్షించారు. సోమవారం సాయంత్రంలోగా ప్రశంసాపత్రాల కోసం ఉద్యోగుల పేర్లను సిఫారసు చేస్తూ లేఖలు అందజేయాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, రెవిన్యూ, మునిసిపల్ తదితర శాఖలు వేడుకల నిర్వహణలో భాగంగా మైదానాన్ని సిద్ధంచేయడం, వేదిక ఏర్పాట్లు, మైదానం వద్ద తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, డి.ఆర్.ఓ. ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ. దాట్ల కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ లో ఫిర్యాదులు వెల్లువా

గాజువాక, జనవరి 20, మేజర్ న్యూస్



గాజువాక మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ లో ఫిర్యాదారులు గాజువాక తహసిల్దార్ తోట శ్రీవల్లి, గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి కు అందజేశారు. సోమవారం నాడు గాజువాక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ లో మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీవల్లి మాట్లాడుతూ గాజువాక మండల పరిధిలో జీవీఎంసీ, రెవెన్యూ సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని వాటిని ఆయా విభాగాల అధికారులకు పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ రెవెన్యూ అధికారి రామ్ నారాయణ, జీవీఎంసీ సూపరిండెంట్ రమణ, గాజువాక పీ హెచ్ సి సూపరిండెంట్, ఎక్సేంజ్, ఏపీ డీసీఎల్ ఏఈ, మండల అగ్రికల్చర్ అధికారి , మండల ఎడ్యుకేషన్ అధికారి తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను
# రైతులు వినియోగించు కోవాలి

**రావివలస సర్పంచ్ బొత్స అప్పడు, ఉప సర్పంచ్ గుంట్రేడ్డి పద్మావతి....**

**తనిఖీలు నిర్వహించిన పశు వైద్య సిబ్బంది శ్రీరాములునాయుడు, ఏ వెంకటి**





**గరుగుబిల్లి, జనవరి 20 ,మేజర్ న్యూస్:**

ఉచిత పశు వైద్య శిబిరాల ను రైతులు వినియోగించుకోవాలని రావివలస గ్రామపంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, ఉపసర్పంచ్ గుంట్రేడ్డి పద్మావతిలు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరమును సోమ వారం ప్రారంభించారు. ఈసందర్భం గా జరిగిన సమావేశంలో సర్పంచ్ అప్పడు, ఉపసర్పంచ్ పద్మావతిలు మాట్లాడుతూ పశువైద్య శిబిరాల్లో తనిఖీలు నిర్వహించిన అనంతరం పశు వైద్యాధికారులు ఉచితంగా మందులను అందజేయడం జరుగు తుందన్నారు. ఈమేరకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబి రాలను రైతులు సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ఈకార్యక్రమం లో తోటపల్లి ఎడమ కాలువ పరిధి లోని రావివలస నీటి సంఘం అధ్య క్షులు గ%శీ%ట సీత%శీ%నాయుడు, తెలు గుదేశం పార్టీ నాయకులు చొక్కాపు దామోదరనాయుడు, పశు వైద్య సిబ్బంది మంత్రబుడ్డి శ్రీరాములునా యుడు, ఆలుగుల వెంకటి, తదిత రులు పాల్గొన్నారు.

# రీ సర్వే.. మళ్ళీ ప్రారంభం....!

**తొలుత పార్వతీపురం మండలం గోపాలపురం గ్రామంలో**

**తర్వాత అన్ని గ్రామాల్లోనూ నాలుగు నెలల్లో ప్రక్రియ పూర్తి**





**పార్వతీపురం, జనవరి 20, మేజర్ న్యూస్ :**

జిల్లా లో భూముల రీ సర్వే మళ్లీ మొదలైంది. ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామంలో ఈ నెల 20 నుంచి ప్రభుత్వ భూముల్ని కొలుస్తున్నారు. 30వ తేదీ నుంచి ప్రైవేట్, వ్యవసాయ భూములకు కొలతలు వేస్తారు.. తర్వాత మిగిలిన గ్రామాల్లోనూ రీ సర్వే చేపడతారు. ఈ మొత్తం ప్రక్రియను నాలుగు నెలల్లో పూర్తి చేయ సున్నారు. రైతుల సమక్షంలో వారి ఆమోదంతోనే రీ సర్వే చేసేందుకు రెవెన్యూ అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రీ సర్వేను తక్కువ వ్యవధిలో ఏకపక్షంగా నిర్వహించారు. భూముల విస్తీర్ణం తగ్గిందని, హద్దులు మార్చేశారని, హక్కు పత్రాల్లో తప్పులు దొర్లాయని రైతులు పెద్ద సంఖ్యలో వినతులు అందించారు. అన్న దాతల ఆవేదనను పరిగణనలోనికి తీసుకున్న కూటమి ప్రభుత్వం వారికి కల్పించి.. ఆ తర్వాతే రీ సర్వే చేపట్టాలని జిల్లా అధి కారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అవగాహన ముందస్తు సమాచారంతో జిల్లా లో లో 15 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. పార్వతీపురం లో 54రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి.ఇప్పటికే కొన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్త యింది. మిగిలిన చోట్ల సర్వే కోసం.. కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అధికారులు 200 నుంచి 250 ఎకరాలను ఒక బ్లాక్ గా విభజించారు. గ్రామాల్లోని వ్యవసాయ భూముల విస్తీర్ణాన్ని బట్టి సర్వే కోసం మూడు, నాలుగు బృందాల్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ఏ వినతుల వెల్లువ..ఇంతకుముందు రీ సర్వే జరిగిన గ్రామాల్లో పలు సమస్యలు వచ్చాయి. దీనికి సంబంధించి రైతుల నుంచి కూటమి ప్రభుత్వానికి వినతులు/ ఫిర్యాదులు అందాయి. వీటిలో కొన్ని విన తుల్ని పరిష్కరించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలి పాయి. సర్వే నంబరు స్థానంలో ఎల్పీఎం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్)తో భూ హక్కు పత్రాల్ని వైకాపా పాలనలో అందించారు. పక్కపక్కనే ఉన్న నలుగు రైదుగురు రైతులకు కలిపి వాటిని ఇచ్చారు. భూ హక్కు పత్రాల్లో ప్రస్తుత యజమాని పేరు కాకుండా పాత వారి పేర్లను ముద్రించారు. ఆధార్, ఫోన్ నంబర్లనూ మార్చేశారు. కొన్ని పత్రాల్లో భూముల స్వరూపం మారింది. వీటిపై అందిన అభ్యర్థనల్ని పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం ఆ మేరకు జాగ్రత్తలు తీసుకుంటోంది.రీ సర్వే జరిగే గ్రామాలకు కొందరిని డిప్యుటే షన్ పై పంపుతున్నారు. వీరికి తోడుగా గ్రామ సర్వేయర్, వీఆర్వోతో కలిపి ఏర్పాటుచేసిన ద్విసభ్య బృందమూ పనిచేస్తోంది. సర్వే సమయంలో సంబంధిత భూముల యజమానులు అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం పంపుతారు. వారికి అనుకూల తేదీల్లోనే కొలతలు చేపట్టేలా చూస్తున్నారు. ప్రతి పొలానికీ సర్వే రాళ్లు అవసరంలేదనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉంది. రాళ్లను గ్రామ సరిహద్దుల్లో మాత్రమే నాటనున్నారు.

## ఘాట్ రోడ్డులో లారీ ప్రమాదం - తప్పిన ముప్పు





**పాచిపెంట, జనవరి 20, మేజర్ న్యూస్:**

మండలంలోని సాలూరు సుంకి ఒడిస్సా ఘాట్ రోడ్డులో రోడ్డువలస జంక్షన్ వద్ద సోమవారం రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరోక లారి ఢీ కొట్టిన సంఘటన చోటుచేసుకుంది. వెనుక నుండి ఢీకొట్టిన లారీ కేబన్ పూర్తిగా నుజ్జు నుజ్జు అయినప్పటికీ ఎటువంటి ప్రాణ నష్టం గాని గాయాల గాని జరగలేదు. పోలీసుల వివరాలు ప్రకారం ఒడిశా రాష్ట్రము నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు తవుడు లోడుతో వస్తున్న లారీ టైర్ పంచర్ కావడంతో రోడ్డ వలస సమీపము వద్ద టైరు పంచర్ వేసేందుకు నిలిపివేయడంతో వెనుక నుండి మరొక లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలిపారు. దీంతో ఢీ కొట్టిన లారీ కేబన్ నుజ్జు నుజ్జు అయినప్పటికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానిక పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్సై కే వెంకట సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అర్జీలపై తక్షణ చర్యలు తీసుకోండి

**పీజీఆర్ఎస్ కు 68 వినతులు - కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి**





**పార్వతీపురం, జనవరి 20, మేజర్ న్యూస్ :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 68 వినతులు వచ్చాయని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి జిల్లా అధికారులను కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు పరిశీలించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు తెలిపారు. పరిష్కారమైన అర్జీలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, అర్జీలు పునఃప్రారంభం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అందిన కొన్ని అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.లిగుమ్మలక్ష్మీపురం మండలం చింతలపాడు గ్రామానికి చెందిన ఎన్.సింహాచలం ఎల్విన్ పేట, గుమ్మలక్ష్మీపురం పంచాయితీల్లోని అక్రమ కట్టడాలను తొలగించాలని వినతి పత్రాన్ని అందజేశారు.లితమ ఇంటి ప్రక్కన ఉన్న హెచ్.టి లైన్ కరెంటు స్తంభాలు తమ ఇంటిపైకి వాలి ఉండటం వలన ఇంటిపైకి వెళ్ళలేకపోతున్నామని, ఈ విషయాన్ని విద్యుత్ శాఖ సిబ్బందికి పలుమార్లు వివరించినా ఫలితం లేదని, కావున దీనిపై చర్యలు తీసుకోవాలని గరుగుబిల్లికి చెందిన ఎన్.చంద్రశేఖర రావు అర్జీని అందించారు.లితమ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 127/సిలో గల 0.78 సెంట్లు భూమిని పట్టాదారు పాస్ పుస్తకంలో నమోదుచేయాలని కురుపాం నుంచి ఎం.వాసుదేవరావునాయుడు దరఖాస్తు అందజేశారు. లిపార్వతీపురం మండలం డోకిశీల గ్రామ పంచాయతీలో సుమారు 4 ఎకరాల్లో ఉన్న భూమిని ప్రభుత్వం వారు సర్వే చేయించి 1బి, పాస్ పుస్తకాలు మంజూరుచేయాలని బి. నారాయణ రావు కోరారు.లిసాలూరు మండలం అన్నంరాజువలస నుంచి ఎం.ఎల్లమ్మ అర్జీని ఇస్తూ తనకు జీవనాధారం నిమిత్తం మేకల పెంపకం కొరకు సబ్సిడీతో కూడిన రుణాన్ని మంజూరుచేయాలని దరఖాస్తు అందించారు.లిగరుగుబిల్లి మండలం బురదవెంకటా పురం నుంచి బి.సత్యంనాయుడు గత రెండు మాసాలుగా తనకు పింఛను అందడం లేదని, కావున దాన్ని మంజూరుచేయాలని దరఖాస్తును ఎస్డీసీకి అందజేశారు. లిగరుగుబిల్లి మండలం పెదగుడబకు చెందిన ఎన్.తేరిజమ్మ అర్జీని ఇస్తూ తనకు వితంతు పింఛను ఇప్పించాలని కోరారు.లిగరుగుబిల్లి నుంచి కె.సత్యంనాయుడు అర్జీని ఇస్తూ తనకు చెవిటి మిషన్ మంజూరుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కర రావు,ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు,జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, జిల్లా మత్స్య శాఖాధికారి వి.తిరుపతయ్య, జిల్లా గ్రామీణ నీటిసరఫరా విభాగం కార్య నిర్వాహక ఇంజినీర్ ఒ.ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి వి.వి.నగేష్ బాబు, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి ఎస్.కృష్ణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## వన్ స్టాప్ సెంటర్, జిల్లా ఆసుపత్రిని
# తనిఖీ చేసిన మహిళా కమిషన్ మెంబర్



**పార్వతీపురం, జనవరి 20, మేజర్ న్యూస్ :**

పార్వతీపురంలో గల సఖి వన్ స్టాప్ సెంటరును, జిల్లా ఆసుపత్రిని రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గెడ్డం ఉమా సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.సఖి వన్ స్టాప్ సెంటరుకు వచ్చిన కేసు వివరాలు, అత్యాచారానికి గురైన పిల్లలు, సఖి వన్ స్టాప్ సెంటరు ద్వారా అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. సెంటరులో నిర్వహిస్తున్న ఫైళ్లు, రిజిస్టర్లు తదితర రికార్డులను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బందికి సేవలు అందజేయడంలో జాప్యం చేయరాదని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. తదుపరి జిల్లా ఆసుపత్రిని సందర్శించిన ఆమె అత్యాచారానికి గురైన మహిళలకు, పిల్లలు ఆసుపత్రికి వచ్చినప్పుడు చేయవలసిన పరీక్షలు సత్వరమే చేసి, మెరుగైన వైద్యాన్ని అందించాలని సూపరింటెండెంట్ ను కోరారు. ఈ పర్యటనలో ఆమెతో పాటు నోడల్ ఆఫీసర్, జిల్లా బాలల సంక్షేమ అధికారి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ మరియు స్టాఫ్ సెంటర్ స్టాఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సక్రమంగా చేయాలి

## జిల్లా ప్రోగ్రాం అధికారి

**పార్వతిపురం రూరల్ జనవరి 20 (మేజర్ న్యూస్)**



: లెప్రసి సర్వేనో గ్రామస్థాయిలో చిత్తశుద్ధిగా చేయాలని సమగ్ర నివేదికను అందజేయటట్లు చూడాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి టి జగన్ మోహన్ రావు ఉన్నారు. మండలంలోని ఎం.ఆర్ నగరం,చినబొండపల్లి గ్రామాలను సోమవారం సందర్శించి హెల్త్%డ%వెల్నెస్ కేంద్రాలు, లెప్రసీ సర్వే తనిఖీ చేశారు. కుష్టువ్యాధి లక్షణాలు గుర్తించడం కోసం సర్వే చేపడుతున్న తీరు,ఏమేరకు పూర్తి చేసారు వివరాలు పరిశీలించారు. అనుమానిత లక్షణాలతో ఎవరినైనా గుర్తించారా అని ఆరా తీసి సర్వే పూర్తి చేసిన ఇంటికి మార్కింగ్ విధానాన్ని గమనించారు.ప్రతీ ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు అందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలన్నారు. లక్షణాలను త్వరగా గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని సూచించారు. కుష్టువ్యాధిని గుర్తించే లక్షణాల కర పత్రికలను ప్రజలకు అందజేసి అవగాహన కల్పించాలన్నారు. అక్కడ స్థానికులతో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఓపి రికార్డులు,మందులు తనిఖీ చేశారు. ప్రతీ రోజూ ఎంత మందికి ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నారు,అందిస్తున్న చికిత్సా వివరాలు పరిశీలించారు.మందుల లభ్యత, కాలపరిమితి పరిశీలించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది అందుబాటులో ఉంటూ గ్రామీణ ప్రజలు వైద్య అవసరాల నిమిత్తం ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్తిబాబు,జయలక్ష్మి,వైద్య సిబ్బంది పద్మావతి, కమలకుమారి,నందిని,పోలమ్మ, ఆశ కార్యకర్తలు,సిహెచ్డబ్ల్యూ లు ఉన్నారు.

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి



**పార్వతీపురం, జనవరి 20, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ డా., ఓ.దిలీప్ కిరణ్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 05 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ గారితో పాటుగా ఎస్సై ఫ్రకృద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జీవీఎంసీ భీమిలి జోన్-1 కార్యాలయం లో సర్వీస్ ప్రొవిడర్స్ మేళా



**భీమునిపట్నం, జనవరి 20, మేజర్ న్యూస్ :**

జీ.వీ.ఎం.సీ భీమిలీ జోన్ -1 కార్యాలయంలో సోమవారం మధ్యానం 2:00 గంటలకు మెప్మా మరియు హోమ్ ట్రయాంగిల్ సంయుక్త ఆద్వర్యం లో సర్వీస్ ప్రొవైడర్లను ఇ-కామర్స్ ప్లాట్ఫామ్లోకి ఆన్బోర్డ్ చేయడానికి జోన్ పరిధిలో ఉన్న వివిధ సర్వీస్ ప్రొవైడర్ లకు "సర్వీస్ ప్రొవిడర్స్ మేళా " నిర్వహించడం జరిగింది. ఈ మేళా కార్యక్రమంలో గౌరవ జోనల్ కమీషనర్, జోన్-1, జి.వి.యం.సి శ్రీమతి పి. ప్రేమ ప్రసన్న వాణి, 3 వార్డు కార్పోరేటర్ శ్రీమతి గంటా అప్పలకొండ, ఏ.పి.డి వి కె దొర, సి.ఒ.లు మరియు ఆర్.పి.లు పాల్గొన్నారు. ఈ మేళా లో మొత్తంగా 68 మంది వివిధ రకాల సర్వీస్ ప్రొవైడర్స్ విద్యుత్ సేవలు-45, ప్లంబింగ్ సేవలు-6, వడ్రంగులు-5, ఎసి-5, బ్యూటీషియన్స్ మహిళలు-5, బ్యూటీషియన్స్ పురుషులు-2 , టి.వి మెకానిక్-1 వారు పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

## అలుపెరగని ప్రజాసేవకుడు
# బొండా నరసింహమూర్తి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



**భీమునిపట్నం, జనవరి 20, మేజర్ న్యూస్ :**

నిరంతరం ప్రజలమధ్య ఉంటూ, మంచి మనసున్న వ్యక్తిగా అందరికీ సుపరిసితులు, ప్రజా సేవకులు, నా గురువర్యులు బొండా నరసింహామూర్తి అకాలమరణం నా మనసుని కలసివేసిందని భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.స్థానిక భీమునిపట్నం బ్యాంకు కోలనీలో నివాసం ఉంటున్న కీ. శే. బొండా నరసింహమూర్తి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం మాజీ చైర్మన్ గా, భీమిలి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గా, స్థానిక వ్యాపారవేత్తగా అందరికీ సుపరిచితులని అన్నారు. ప్రజా సేవకునిగా, మచ్చలేని రాజకీయ నాయకునిగా, టెన్నీస్ క్రీడాకారునిగా, బ్యాంకు కోలనీలో వెలసిన శ్రీ కుంచమాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధిలో, భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాల్లో చురుకుగా పాల్గొని విజయవంతంగా నడిపించడంలో కీలకపాత్ర పోషించి, స్థానిక ప్రజలకు తలలో నాలుకవలే విశిష్టమైన సేవలు అందించిన నా గురువర్యులు కీ. శే. బొండా నరసింహమూర్తి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు దేవుడు మనోదైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్ధిస్తున్నామని గంటా నూకరాజు తెలియజేసారు.

## సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా...
## టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వ హించిన సమస్యల పరిష్కార వేదిక

**పాల్గొన్న కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు**

**సమస్యలు పరిష్కారానికి చర్యలు.. మధుసూధనరావు వెల్లడి**

**గరుగుబిల్లి,జనవరి 20, మేజర్ న్యూస్:**



సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం సమస్యలు పరిష్కార వేదిక కార్యక్ర మమును నిర్వహించారు. ఈకార్య క్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ తో కలిసి డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన అర్జీలను స్వీకరించారు. బాధితుల నుంచి వచ్చిన వినతులన్నింటిని సంబంధిత అధికారులకు పంపించి సత్వర పరి ష్కారం చూపుతామని అర్జీదారులకు ఈసందర్భంగా హామీ ఇచ్చారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన భూఅక్రమణలు, దౌర్జన్యాల కు సంబంధించిన వినతులే ఎక్కు వగా వస్తున్నాయని నేతలు తెలి పారు. వైఎస్సార్సీపీ నాయకులు తమ భూములను అన్యాయంగా ఆక్రమించుకున్నారంటూ పేదలు, మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి వినతులు ఇస్తున్నారని వెల్లడించారు. తమ భూములను 22ఏ కింద చేర్చి అసైన్డ్ భూములు అంటున్నా రని, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఎద్దేవా చేశారు. అందుకు ఇప్పుడు వస్తున్న ఫిర్యాదులే సాక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేసిన అర్జీలను ఆయా శాఖల కు పంపించి వీలైనంత త్వరగా పరి ష్కరించే విధంగా చర్యలు తీసు కుంటామని రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమా ర్ తో పాటు, డైరెక్టర్ మధుసూదన రావులు, స్పష్టం చేశారు.

# రహదారి నిబంధనలు పాటించాలి

**రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాలు**
**ఎం వి ఇన్స్పెక్టర్ లు జి సత్య నారాయణ, ఎం రమేష్ కుమార్ లు**
**ఎర్రన్నగుడి జంక్షన్ లో రహదారి నిబంధనలపై అవగాహన**
**జిల్లా రవాణా శాఖ అధికారి టి దుర్గాప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం**

గరుగుబిల్లి, జనవరి 20 ,మేజర్ న్యూస్:



వాహనచోదకులు విధిగా రహదారి నిబంధనలు పాటించాలని పార్వతీపురం మన్యం జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఎం వి ఇన్స్పెక్టర్ లు జి సత్యనారాయణ, ఎస్ రమేష్ కుమార్ లు అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా రవాణా శాఖ అధికారి టి దుర్గా ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న రహదారి భద్రతా మాసోత్సవాల లో భాగముగా సోమవారం మండల పరిధిలోని ఎర్రన్న గుడి జంక్షన్ వద్ద రవాణా శాఖ అధికారులు రహదారి నిబంధనలతో పాటు ట్రాఫిక్ నిబంధ నలపై వాహన చోదకులకు అవగా హన కల్పించారు. ఈసందర్భంగా ఎం వి ఇన్స్పెక్టర్లు జి సత్యనారాయ ణ, ఎస్ రమేష్ కుమార్ లు మాట్లా డుతూ రహదారి భద్రతా మాసోత్స వాలలో భాగముగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమా లను నిర్వహిస్తున్నామని పేర్కొన్నా రు. జాతీయ రహదారుల సంస్థ (నేషనల్ హైవే అథారిటీ), రహదా రుల మంత్రిత్వ శాఖ రహదారులపై సురక్షిత ప్రయాణం (సడక్ సురక్ష అభియాన్) కార్యక్రమం 2025లో భాగంగా ఫిబ్రవరి 15వ తేదీ వరకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగముగా వాహనదారులకు రోడ్డు భద్రత, ప్రచార సామాగ్రి ,కరపత్రాలు, బ్రోచర్లతో ,అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహ నాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని ఎంవి ఇన్స్పెక్టర్లు సత్య నారాయణ, రమేష్ కుమార్ లు తెలి పారు. ద్విచక్ర వాహన%శీ%లో ముగ్గురు ప్రయాణించ కూడదని పేర్కొన్నారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయా ణికులను తరలించవద్దని ఈసంద ర్భంగా తెలియజేశారు. పాఠశాలలకు విద్యార్థులను తీసుకువెళ్లే బస్సులు, మరియు ఆటో డ్రైవర్లు, అధిక సంఖ్యలో పిల్లలను ఎక్కించవద్దని కోరారు. ఈకార్యక్రమంలో పార్వతీ పురం రవాణా శాఖ కార్యాలయం ఏవో జి సీతారాం, బి కాశీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిచెరువులో బోటు షికారు ఏర్పాటు చేయండి

**టిడిపి 3వ డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు**



భీమునిపట్నం, జనవరి 20, మేజర్ న్యూస్

: భీమునిపట్నంలో పర్యాటకుల రద్దీ పెరుగుతుందని, ఎంతో మంచి చరిత్ర ఉన్న పట్టణమని, పర్యాటకుల ఆకర్షణకోసం, వారి సౌలభ్యం కోసం మరికొంత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని భీమిలి జోన్ టిడిపి 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పిర్యాదుల వేదిక సందర్భంగా భీమిలి జోనల్ కమీషనర్ కి గంటా నూకరాజు 3వ వార్డులో ఉండే పలు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మిచెరువును ఎంతో అందంగా తీర్చిదిద్దామని అన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, గార్డెన్ ఎంతో అందంగా ఉందని అన్నారు. పర్యాటకుల సౌలభ్యం కోసం బోటు షికారు ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలియజేసామని అన్నారు. అదేవిదంగా భీమునిపట్నంకి ఒక ప్రత్యేక చరిత్ర ఉందని అన్నారు. ఆ చరిత్రకు ప్రతిరూపం అయిన భీముడి విగ్రహం గోస్తనీ నదిలో ఏర్పాటు చేసి హైదరాబాద్ టాంక్ బండ్ తరహాలో అభివృద్ధికి ప్రతిపాదనలు తయారుచేయాలని కోరారు. తీరం తరచూ కోతకు గురవుతుందని అన్నారు. అందువలన ముందు చర్యల్లో భాగంగా తీరం. వెంబడి లైట్ హౌస్ నుండి శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం వరకు రక్షణ గోడ నిర్మించాలని అన్నారు. బోయవీధిలో ప్రస్తుతం ఉన్న సామాజిక భవనం పైన మరొక అంతస్తు నిర్మించి స్థానిక మత్స్యకారులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. నేరెళ్లవలస కోలనీ, బొడ్డేడు గెడ్డ ప్రాంతంలో సామాజిక భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని త్వరతగతిన నిర్మించాలని అన్నారు. భీమిలి కస్తూరిభా బాలికా విద్యాలయం దగ్గర్లో ప్రభుత్వ నిధులతో కళ్యాణమండపం నిర్మాణం మధ్యలో నిలుపుదల చేశారని అధికారులు సందర్శించి సమస్యను పరిష్కరించి వీలైనంత త్వరగా నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

# మజ్జి శ్రీను ను సన్మానించిన భాగం సుధాకర్



భీమునిపట్నం, జనవరి 20, మేజర్ న్యూస్ :

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ సమన్వయకర్త గా నియమింపబడిన విజయనగరం జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ అయిన మజ్జి శ్రీనివాసరావుని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం భీమిలి ఏం.పి.పి. వాసు రాజు, ఆనందపురం మండలం వైసిపి పార్టీ అధ్యక్షులు బంక సత్యం భీమిలి వైస్ యంపిపి బోని బంగారు నాయుడు, వైసిపి పార్టీ సోషల్ మీడియా భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ గా వైసిపి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ పని చేసిన విషయాలపై మజ్జి శ్రీనుకి సుధాకర్ గురించి వివరించారు. నీలాంటి వారికి నావద్ద సరైన గుర్తింపు ఉంటుంది నీకు నేనున్నాని ఆయన సంపూర్ణ హామీ ఇచ్చారు.

# జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం

గొలుగొండ మేజర్ న్యూస్






గొలుగొండ మండలం లో జనవరి 20 నుంచి జనవరి 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నేడు అనగా జనవరి 20న చీడిగుమ్మల గ్రామంలో నిర్వహించడం జరిగింది .కార్యక్రమానికి %గ్రాుజ% సుర్ల గిరిబాబు గారు, %వీూజ% లెక్కల అప్పలనాయుడు గారు, సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయ్ గారు ,వైస్ సర్పంచి కసిరెడ్డి సత్యనారాయణ గారు, నర్సీపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. %ఔ%. రాంబాబు గారు విచ్చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. శిబిరంలో 200 గొర్రెలు మేకలకు,20 పశువులకు మరియు 50 కోళ్లకు నట్టల నివారణ మందులు వేశారు. అనారోగ్య పశు వులకు పేడ పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులు చేశారు. ఎదకురాని పశువులకు చికిత్సలు చేశారు కార్యక్రమంలో కృష్ణదేవిపేట పశు వైద్యశాల పశు వైద్య సహాయకులు, CADDL ల్యాబ్ టెక్నీషియన్ మరియు కృష్ణ దేవి పేట వెటర్నరీ డాక్టర్ శిరీష పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు 10 ఆర్జీలు

భీమునిపట్నం, జనవరి 20, మేజర్ న్యూస్ :

జోన్-%×% ,జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పి. జి. ఆర్.ఎస్. ) కార్యక్రమంకు 10 అర్జీలు వచ్చినవని జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం: 02, ఇంజనీరింగ్ విభాగానికి - 07, ప్రజారోగ్యం విభాగం - 01 వచ్చినవి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని జోనల్ కమీషనర్ తెలిపారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.**

పలాస, జనవరి 20, మేజర్ న్యూస్




యువత రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా గ్లో సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 22 బుధవారం నాడు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే శిరీష తెలిపారు.రక్తదానం చేయడం వల్ల శరీరంలో నూతన రక్తం ఏర్పడి ఆరోగ్యవంతులుగా ఉంటారని చెప్పారు.రక్తదాన కార్యక్రమం ఆరోజు ఉదయం 7 గంటల నుండి పలాస శాసనాం లో గల ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు.కనుక యువకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# అన్యాక్రాంతం అయిన డిఫారం భూమి స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు.



రావికమతం జనవరి 20 మేజర్ న్యూస్ :

మండలంలో మరుపాక గ్రామానికి చెందిన నాలుగు ఎకరాలు డి ఫారం భూములను సోమవారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్రామానికి చెందిన ఏలూచూరి మహాలక్ష్మి, ఎలుచూరి రాజబాబు , పైడమ్మ, చిన్నయ్యలకు జీవనోపాధి కోసం సర్వే నెంబర్ 180,181 లలో సుమారు నాలుగు ఎకరాలు ప్రభుత్వం డి పట్టా మూలంగా ఇచ్చిన భూములు ను అనధికారికంగా ఇదే గ్రామానికి చెందిన బోర్రా సోంబాబుకు విక్రయించారని వీఆర్వో నాగరాజు తెలిపారు. ప్రస్తుతం సోంబాబు ఈ భూములలో జీడి మామిడి తోటలు పెంచుతున్నారన్నారు. ఈ భూములు సోంబాబు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని పట్టా దారులు అయిన ఎలుసూరి రాజబాబు పైడమ్మ, చిన్నయ్యలు కు చెందిన వారసులు తిరిగి సోంబాబు నుంచి భూమి తీసుకొని సాగు చేయాలని ప్రయత్నించారు. దీంతో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొంది. తమ కు ప్రభుత్వం ఇచ్చిన భూములు ఇప్పించాలని ప్రభుత్వం నుంచి డి పట్టా పొందిన వారసులు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు .. ఈ విషయమై తదుపరి చర్యలు తీసుకోవాలని సీసీఎల్ నుంచి తాసిల్దారుకు వెంకటరమణ కు ఉత్తర్వులు జారీఅయ్యాయి. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయినందున తక్షణం ఈ నాలుగు ఎకరాల డి పట్టా భూములను స్వాధీనం చేసుకోవాలని తాసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వీఆర్వో నాగరాజు వీఆర్ఏ చిన్న వివాదాస్పద భూములను స్వాధీనం చేసుకొని ఏ ఒక్కరు ఈ భూమి సాగు చేయకూడదని బోర్డులను అమర్చారు.

# ఎమ్మెల్యే సుందరపు తిమ్మరాజుపేట ఆకస్మిక పర్యటన



. మునగపాక జనవరి 20 మేజర్ న్యూస్

మండలం.లో తిమ్మరాజుపేట గ్రామంలో పర్యటించిన స్థానిక శాసనసభ్యులుసుందర విజయకుమార్ . గ్రామంలో ఉన్న బొందల ఆక్రమణలపై,. మురికి నీరు రోడ్లపై రావడం. శానిటేషన్ లోపాన్ని పరిశీలించి అధికారుల నిర్లక్ష్యం కారణంగా వ్యవహరించినట్లు అయితే ప్రజలు దోమలు బారిన పడే డెంగ్యూ వ్యాధి సోకే ప్రమాదం ఉంది, ప్రజలు అనారోగ్య పాలవుతారు. అలా కాకుండా ఉండాలంటే గ్రామాల్లో పరిశుభ్రత ముఖ్యం అని వచ్చే వారం నాటికి. మరలా తిమ్మరాజుపేట గ్రామం వచ్చేటప్పటికి సానిటేషన్ సక్రమంగా లేకపోతే. అధికారులపై చర్యలు తీసుకుంటామని. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, భీమిశెట్టి ఉమా శంకర్ మాస్టారు,, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, కర్రీ భద్రరాజు, సూరిశెట్టి హరీష్, శరగడం నాగార్జున, ,సరగడం శివ బాపు నాయుడు.బొడ్డేడ వెంకటరమణ. దొడ్డి భాస్కరరావు. . సరగడం జగన్నాధ%శీ%, పచ్చికూర నర్సింగరావు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రక్తదానం వేరొకరికి పునరుజ్జీవం.

**రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి.**
**టిడిపి నేత దువ్వాడ శ్రీకాంత్.**

పలాస, జనవరి 20, మేజర్ న్యూస్



రక్తదానంతో వేరొకరికి పునరుజ్జీవం కలుగుతుందని, కనుక యువత రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వాడ శ్రీకాంత్ కోరారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జ్ఞాపకార్థం పలాసలో ఈనెల 22వ తేదీ బుధవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరంలో యువకులు విరివిగా పాల్గొనాలని, ప్రతి ఏడాది ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష,వెంకన్న చౌదరి దంపతులు భారీగా రక్తదాన శిబిరం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా జీవించాలని శ్రీకాంత్ కోరారు.ముఖ్య మంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అవసరమైన వారికి,ఆపదలో ఉన్నవారికి విశేష వైద్య సేవలు అందిస్తుందన్నారు.తల సేమియా వ్యాధి బాధితులకు, అత్యవసరమైన వారికి రక్తాన్ని అందిస్తూ ఆపదలో ఉన్నవారికి సహాయంగా నిలుస్తుందన్నారు.ఈ ఏడాది కూడా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష,వెంకన్న చౌదరి దంపతుల ఆధ్వర్యంలో సుమారు 1000 మంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా పలాస శాసనాం వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ వివరించారు.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నేతలు,కార్యకర్తలు,అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానానికి ముందుకు రావాలని దువ్వాడ శ్రీకాంత్ కోరారు.

**లంకెల బిందులు ఉన్నాయంటూ**

# బురిడీ కొట్టించిన దొంగ బాబా



ఆనందపురం జనవరి 20 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో లంకెల బిందువుల పేరిట మోసానికి పాల్పడ్డారు వివరాల్లోకి వెళితే ఆనందపురం సీఐ సిహెచ్ వాసు నాయుడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు ఆనందపురం మండలం బంటుపల్లి వారి కల్లాలకు చెందిన ఫిర్యాదు మేరకు ఈ వ్యవహారం గుట్టురట్టయింది గత రెండు నెలల క్రితం అప్పలరాజుకు తెలిసిన బంధువుల ద్వారా యోగేంద్ర బాబా అలియాస్ పైడిపాటి వెంకట భార్గవ్ రాఘవ (35) పరిచయం అయ్యాడు కొన్ని రకాల పూజలు చేస్తే లంకెల బిందెలు లభ్యమవుతాయని నమ్మబలికాడు దీనికి లక్షలో ఖర్చు అవుతుందని అనటంతో అప్పలరాజు మరో ముగ్గురు స్నేహితులతో మాట్లాడి కలుపుకున్నాడు ఈ నలుగురు కలిసి దొంగ బాబాకు 28 లక్షల రూపాయలు మొట్ట చెప్పారు దొంగ బాబా పథకం ప్రకారం అనంతపురం మండలం గుడిలోవల పరిసర నిర్మానిష్య ప్రాంతంలో రాళ్లతో నింపిన నకిలీ బిందెలను పాతిపెట్టారు నకిలీ బాబా బాధితులను ఆ ప్రాంతానికి తీసుకెళ్లి పూజలు చేయించారు గుడిలోవలో పురాతన దేవాలయం ఉండటంతో బాధితులకు మరింత నమ్మకం చేశాడు దొంగ బాబా పథకం ప్రకారం పాతి పెట్టిన స్థానాన్ని తవ్వించి లంకెల బిందులు బ

# పోతురాజు బాబు ఆలయ తలనీలాలు వేలంపాట వాయిదా



రావికమతం జనవరి 20 మేజర్ న్యూస్ :

మండలంలో కళ్యాణపు లోవ పోతురాజు బాబు ఆలయంలో సోమవారం నిర్వహించిన వేలంపాట వాయిదా పడింది. ఫిబ్రవరి 26న ఈ ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన తలనీలాలు, కొబ్బరి చిప్పలు సొంతం చేసుకోవడానికి దేవా ధర్మదేయ శాఖ కొత్తకోట గ్రూప్ దేవాలయ చైర్మన్ ఆశ కిరణ్మయి ఆధ్వర్యంలో ఆలయంలో వేలంపాట నిర్వహించారు. నిర్ణయించిన ధరావత్తు చెల్లించి ఐదుగురు కాంట్రాక్టర్లు వేలంపాటలో పాల్గొన్నారు. ఒక లక్ష 16 వేల రూపాయలు వరకు వేలంపాట కొనసాగింది. ఆపై కాంట్రాక్టర్లు ముందుకు వెళ్లకపోవడంతో ఈ నెల 31 న తిరిగి మరొకసారి వేలంపాట నిర్వహిస్తామని ఈవో ఆశా కిరణ్మయి తెలిపారు. గత ఏడాది ఈ ఉత్సవాలకు తలనీలాలు, కొబ్బరి చిప్పలు సొంతం చేసుకోవడానికి ఒక లక్షా 90 వేల రూపాయలకు వేలంపాట ఖరారు అయిందని గుర్తు చేశారు. ఈ మొత్తం కన్నా తక్కువకు వేలంపాట వెళ్ళినందున వాయిదా వేస్తున్నామన్నారు.

**పార్క్ స్థలాన్ని కాపాడాలని**

# పబ్లిక్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు



గాజువాక, జనవరి 20, మేజర్ న్యూస్

పెదగంట్యాడ వినాయక నగర్ వుడా కాలనీ లో ఉన్న ఏపీజే అబ్దుల్ కలాం పార్క్ లో శ్రీ దుర్గా దేవి రజకుల సంక్షేమ సంఘం రజకులు పార్కును ఆక్రమించి అనధికారంగా పాకలను వేశారని పబ్లిక్ గ్రీవెన్స్ లో ఏపీ హైకోర్టు న్యాయవాది అండిబోయిన లక్ష్మి ఆధ్వర్యంలో వుడా కాలనీ వినాయక నగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గాజువాక తహసిల్దార్ శ్రీవల్లి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఏ శేషాద్రి లకు ఫిర్యాదును అందించారు. సోమవారం నాడు జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఉడా కాలనీ అసోసియేషన్ సభ్యులు వినాయక నగర్ లో ఉన్న ఏపీజే అబ్దుల్ కలాం పార్క్ వెనుక, కాలువ అవతల వైపున రజకులకు దోబీకాన నిర్మించి ఇవ్వడం జరిగినది అక్కడ ఉన్న ఖాళీ స్థలాలలో అనాధికారకంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని ఖాళీ ప్రదేశాన్ని కొంతమంది అమ్మి సొమ్ము చేసుకున్నారని అదేవిధంగా పార్కులో అక్రమంగా పాకలను వేసి దానిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో రజకులు చాలా రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారని దానిని కాలనీ అసోసియేషన్, కాలనీవాసులు కలిసి అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఖాళీ స్థలంలో అనధికార నిర్మాణాలను తొలగించాలని , అబ్దుల్ కలాం పార్కు నిమిత్తం జీవీఎంసీ 30 లక్షల రూపాయలు మంజూరు చేశారని అధికారులకు వివరించారు.జీవీఎంసీ, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆ స్థలంలో ఏ విధమైన ఆక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరుసు సత్యం, ఎం సత్యనారాయణ, అండిబోయిన అప్పారావు, భవన్ నారాయణ ,రాము ,కేశవరావు, విఆర్ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల భారతీదేవి ,కాలనీవాసులు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో కోట్ల కుంభ కోణం

**పరారి లో ఉన్న నిందితురాలిని అదుపులోకి తీసుకున్న న్యూ పోర్ట్ పోలీసులు**

గాజువాక, జనవరి 20, మేజర్ న్యూస్




పెదగంట్యాడ యాత గ్రానానికి చెందిన కండిపల్లి వెంకటలక్ష్మి చిట్టీల పేరుతో కోట్ల రూపాయలు వసూళ్లు చేసి పరారయ్యింది. ఈమె భాదితులు ఒక్క పెద గంట్యాడ, గాజువాక ప్రాంతంలోనే కాకుండా విశాఖ నగరం లో కూడా ఉండడం విసేసం. దీంతో భాదితులు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ తో పాటు నగర పోలీసు కమిషనర్ కు కూడా పిర్యాదు చేసారు. దీంతో భాదితులు, పోలీస్ లు కూడా చిట్టీ నిర్వాహకురాలు వెంకట లక్ష్మీ జాడ కోసం వెతుకుతున్నారు. సోమవారం యాతపాలెం గ్రామానికి చెందిన భాదితులు కొందరు వెంకట లక్ష్మీ నీ కొండకర్ల లలో ఉందని సమాచారం అందడంతో పోలీసుల సాయంతో న్యూ పోర్ట్ పోలీసులు వెంకట లక్ష్మీ నీ అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వెంకట లక్ష్మీ పోలీసుల అదుపులో ఉంది.

# పాతపట్నం కూటమిలో మూడు ముక్కలాట ?

- జనసేన ,బీజేపీ లతో దేశంపార్టీ సమన్వయ లోపం
- ఎమ్మెల్యేతీరు పై డెప్యూటీ సి యం పవన్ కళ్యాణ్ దృష్టికి కొరికాన.
- అధికార సమావేశలకు, బీజేపీ, జనసేన గైర్హాజర్.
- నియోజక వర్గంలో చాపక్రింద నీరులాపెరుగుతున్న అసమ్మతి.





కొత్తూరు జనవరి 20(మేజర్ న్యూస్ )

పాతపట్నం నియోజక వర్గంలో కూటమిపార్టీలలో అంతర్గత కుమ్ము లాట చాపక్రింద నీరులా తారాస్థాయికి చేరుకొన్నాయి.నియోజక వర్గంలో కూటమి భాగస్వామ్య పార్టీ తెలుగుదేశం పై వ్యవహ రిస్తున్న తీరుపై మండి పడుతున్నాయి. పాతపట్నం ఎమ్మెల్యేయం జి ఆర్ , భారతీయ జనతా పార్టీ నేత సిరిపురంతేజేశ్వరరావు ల మధ్య తత్సంబంధాలు దాదాపు తెగిపోయినట్లే కన్పిస్తున్నాయి.అధికార, ప్రైవేట్ కార్యక్రమాలకు సిరిపురం ను ఎమ్మెల్యే యంజియర్ దూరం పెడుతూ వస్తున్నారని సిరిపురం అనుచరులు బహాటంగా ఆరోపిస్తున్నారు.ఇటీవల పాతపట్నం నియోజకవర్గం లో జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు పర్యటించినప్పుడు

బీజేపీ నేత సిరిపురం తెజేశ్వరరావు తో సహా పార్టీ ముఖ్య అనుచరులను కార్యక్రమానికి ఆహ్వానించ లేదని అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. నియోజక వర్గంలో కూటమి భాగస్వామ్య పార్టీల పొత్తు నిభందనలు ఎమ్మెల్యే యం జి ఆర్ విస్మరిస్తున్నారని కూటమి పార్టీ ఒప్పందం విస్మరిస్తూ పొత్తు తూట్లు పొడుస్తూ నియంతృత్వ పోకడలు అవలంబిస్తు న్నారని ఆరోపిస్తూ బిజెపి అధిష్టానం దృష్టి కి తీసుకొని వెళ్లినట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇలాగైతే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తుకు విఘాతం కలుగుతుందని సిరిపురం రాష్ట్ర అదిష్టాన పెద్దల దృష్టి పెట్టినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యం లో సిరిపురం నియోజకవర్గం లో పార్టీ బలోపేతనికి దృష్టి సారించారు. సభ్యత్వ నమోదు లో క్రియాశీలక సభత్వనమోదు లో జిల్లా లో మొదటి స్థానం, సాధారణ సభ్యత్వాల నమోదు ద్వితీయ స్థానం లో నిలవడానికి విశేష కృషి చేశారని ఆయన ముఖ్య అనుచరులు పేర్కొంటున్నారు.ఇక జనసేన , తెలుగుదేశం పార్టీ ల మధ్య పొత్తు మరీ దారుణంగా తయారైందని వార్తలు బాహాటంగా విన్పిస్తున్నాయి. నియోజకవర్గం లో పలు జనసేన పార్టీ నాయకులు , కా ర్య క ర్త లు , అభిమానులు వేసిన కటౌట్లు చింపివేసిన సంఘటనలు ఎమ్మెల్యే వ్యవహ రిస్తున్న తీరుపై , సుడా చైర్మన్ గా కొరికాన రవికుమార్ బాధ్యతలు చేపట్టిన తరువాత ఆధారాలతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలిసింది. నియోజకవర్గం కూటమి భాగస్వామ్య పార్టీల పరిస్థితి పై పవన్ కళ్యాణ్ సమీక్షించిన తర్వాత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు వివరించినట్లు విశ్వాసనీయ సమాచారం.నియోజకవర్గంలో కూటమి పార్టీల పొత్తుకు భంగం వాటిల్లే పరిస్థితులు ఏర్పడితే తన దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే కు చెప్పినట్లు తెలిసింది. యల్ యన్ పేట, హిరమండలం మండల కేంద్రాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున కొరికాన చారిటీబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా సరఫరా చేయడం వలన కోరికానకు మండల ప్రధాన కేంద్రాల ప్రజలు అభినందనలు తెలియ జేయడం విశేషం. ఇక పాతపట్నం నియోజకవర్గం వర్గ చరిత్ర లో ఇప్పటి వరకు యాభై వేల మెజార్టీ తో గెలిచిన చరిత్ర మామిడి గోవిందరావుదేనని చెప్పవచ్చు. ఐతే నియోజకవర్గం లో తెలుగుదేశం పరిస్థితి చాపక్రింద నీరులా వర్గ పోరు రోజు రోజు కు పుంజు కొంటుందని విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి. ఎన్నికల్లో దేశం జెండా భుజానా వేసుకొని మోసిన నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. నియోజకవర్గం లో దేశం పార్టీ రెండు వర్గాలుగా చీలి పోయింది. దీనికి తోడు జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట వెంకట రమణ అనుచరులను ఎమ్మెల్యే పట్టించు కోవడం లేదన్న విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి. నియోజక వర్గం కలమటవెంకటరమణ కు ఎమ్మెల్యే గోవింద రావు మధ్య తలెత్తిన ఆకులతంపర ఉచిత ఇసుక ర్యాంపు వివాదమే చెప్పవచ్చు. కొత్తూరు మండలం లో పార్టీ రెండు వర్గాలు చెలిపోయింది.రెండు వర్గాల నుఒక త్రాటిపై తీసుకొని వెళ్లడంలో విఫలమయ్యా రన్న విమర్శలు పార్టీలో విన్పిస్తున్నాయి. దీనికితోడు వైసీపీ హయాంలో ఎమ్మెల్యేగా పనిచేసిన రెడ్డి శాంతి పై నియోజకవర్గం లో అసమ్మతి చోటు చేసుకోడానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని, అత్యధిక మెజార్టీ తో గెలుపొందిన యంజి ఆర్ కు ఎనిమిది నెలలకే అసమ్మతి తీవ్ర రూపం దాల్చిందన్న విమర్శలు విన్పిస్తున్నాయి.యం జి ఆర్ రాజకీయ రంగం ప్రవేశించినప్పుడు ఆయన వెనుక పార్టీ జెండా మోసి తిరిగిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రస్తుతం జెండా మోసిన వారు ఎమ్మెల్యే వెనుక కన్పించడం లేదని కొంతమంది ఆరోపిస్తున్నారు ఏది ఏమైనా ఇదే పరిస్థితి కొనసాగితే నియోజకవర్గం లో తెలుగుదేశం స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని పార్టీ పరిశీలకులు భావిస్తున్నారు.

## ఎమ్మెల్యే లోకం నాగమధుదు సమక్షంలో పార్టీలో చేరుతున్న పడాల కుటుంబం




పూసపాటిరేగ / భోగాపురం, జనవరి 20 ( మేజర్ న్యూస్):

భోగాపురం మండలం వైకాపా సీనియర్ నాయకులు పడాల శ్రీనివాసరావు తన కుటుంబ సభ్యులతో కలిసి వైకాపాను వీడి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సమక్షంలో జనసేన పార్టీలో సోమవారం చేరారు. వైకాపాలో మంచి పట్టున్న నాయకుడిగా ఎదిగిన పడాల శ్రీనివాసరావు మంచి గుర్తింపు ఉండేది. జనసేన పార్టీలో మంచి జోష్ ఉండడంతో ప్రత్యేక ఆకర్షితులైన పడాల శ్రీనివాసరావు తన సతీమణి భోగాపురం మాజీ జడ్పిటిసి సభ్యురాలు పడాల రాజేశ్వరి, మండల ఉపాధ్యక్షురాలు అయిన పడాల సత్యవతి లతో కలిసి వైకాపాను వీడి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సమక్షంలో ముంజేరు పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పడాల శ్రీనివాసరావు కుటుంబాన్ని సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పార్టీ కండువాను కప్పారు. వీరితో పాటు భోగాపురానికి చెందిన డెంకాడ ఆనకట్ట నీటి సంఘం మాజీ అధ్యక్షులు పడాల సూర్యనారాయణ,, భోగాపురం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అడ్డగర్ల వెంకటరావు, పేడాడ గ్రామానికి చెందిన సురేష్ కుమార్, జగదీశ్వరరావు కూడా జనసేన కండువాను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదుగా స్వీకరించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ భోగాపరానికి చెందిన సీనియర్ నాయకులు పడాల శ్రీనివాసరావు, వారి కుటుంబం జనసేన పార్టీలో చేరడం వలన పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## దరువు పడందే అమ్మ కలదు

### సన్నాయి వాయిద్యమంటే అమ్మవారికి ఎంతో వినసొంపు

### కాగడాల వెలుతురులోని అమ్మ తిరువీధి

### ఉత్తరాంధ్ర కల్పవల్లి శంబర శ్రీ పోలమాంబ

మక్కువ, జనవరి 21 , మేజర్ న్యూస్:-

అమ్మవారికి డప్పు వాయిద్యమన్నా, సన్నాయి , వాయిద్యమన్న ఎంతో ప్రీతి. అందుకే అమ్మవారిని గ్రామంలోకి తెచ్చినప్పటి నుండి అంపకం చేసేంత వరకు డప్పు, సన్నాయి వాయిద్యాలు నిరంతరమూ అమ్మ వారి



వెంట ఉంటాయి. డప్పు వాయిద్యాలు తో పాటు కాగడాల వెలుతురు కూడా అమ్మవారికి ఎంతో ప్రీతి పదం. అందుకే డప్పు వాయిద్యాలతో పాటు నిత్యము అమ్మవారు అంటే కాగడాల వెలుతురు ఉండాల్సిందే.! డప్పు వాయిద్యం వినిపించకపోతే అమ్మవారు అడుగు కూడా ముందుకు వేయారంటే ...వేయరు. దరువు పడందే అంబకదలనే... కదలదు. డప్పు దరువు వినిపించకపోతే అమ్మవారి లో పూనకం వస్తుంది.



అప్పుడు వాయిద్య కారులు సర్దుకుని డప్పు దరువు వేస్తే అమ్మవారి పూనకం తో ముందుకు సాగుతారు. అమ్మవారిని గ్రామంలో కి కొని తెచ్చిన నాటి నుండి రోజు గ్రామములో రాత్రిపూట తిరువీధి చేస్తారు. ఆ సమయంలో కూడా అటు డప్పు వాయిద్యం తో పాటు, సన్నాయి వాయిద్యం, మంగళ వాయిద్యం తో సహా కాగడాలు అమ్మ వారి వెంట నిత్యము తిరగాల్సిందే.

## రీ సర్వే తో రైతుల సమస్యలు పరిష్కారం

- ఆనందపురంలో రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీ
- గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తాం
- ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్




ఆమదాలవలస రూరల్, జనవరి 20, మేజర్ న్యూస్

గ్రామాల్లో నెలకొన్న భూమి సమస్యలను తక్షణ పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం రామచంద్రపురం పంచాయతీ ఆనందపురం రెవిన్యూ గ్రామంలో సోమవారం రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ రైతుల సమస్యలకు ఈ కార్యక్రమంతో మేలు జరుగుతుందన్నారు. రైతులు తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని సూచించారు. రైతులు అందజేసిన ఫిర్యాదుల ఆధారంగా కొన్ని భూమి సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించారు. గత ప్రభుత్వం నిర్వహించిన సర్వేల వలన రైతులకు తీవ్ర నష్టం కలిగిందని, ఈ నష్టాలను సరి చేసేందుకు ప్రభుత్వం రైతులకు రీ సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. భూ హక్కులు కలిగిన రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆలయ భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రయోజనకరమైన పథకాలను అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేశామని తెలియజేశారు. గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేసి, ప్రధాన రహదారిని కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాంబాబు, ఆర్ ఐ పప్పల గోవిందరావు, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోవిందరావు, వీఆర్వో శ్రీనివాసరావు, రాష్ట్ర కలింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, సర్పంచ్ ప్రతినిధి చల్ల సింహాచలం, చిట్టివలస సర్పంచ్ ప్రతినిధి గుజ్జల లక్ష్మణారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకేషనల్ కోర్సులుతో ఉపాధి అవకాశాలు.!

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి యస్ అరుణ.!

మెరకముడిదాం జనవరి 20 మేజర్ న్యూస్.

ఒకేషనల్ వృత్తి విద్యాకోర్సులు తో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి యస్ అరుణ తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం




చదువుతున్న విద్యార్థులు కు ఆటో మోటివ్ రంగంలో లో సంక్రాంతి సెలవుల్లో 10 రోజులు పాటు పరమేశ్వర ట్రాక్టర్ గ్యారేజ్ లో ఇంటర్న్ షిప్ ఇవ్వడం జరిగింద న్నారు. విద్యార్థులు వర్కింగ్ స్కిల్ పెంపొందించేందుకు గాను," యువశక్తి శిక్షానిక్ ఏవమ్ సామూహిక వికాస్ సంస్థ" కంపెనీ సౌజన్యతో పలు రకాల అంశాలపై విద్యార్థులు శిక్షణలు పొందారు. విద్యార్థుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆదర్శ పాఠశాల ఒకేషనల్ కోట్స్ ట్రైనర్ శంకర్రావు ఆధ్వర్యంలో వృత్తి విద్య కోర్సుల్లో అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ తెలిపారు.

## ఐటి తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు.!

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివియస్ అరుణ.!

మెరకముడిదాం జనవరి 20 మేజర్ న్యూస్.

ప్రస్తుతం నడుస్తున్న టెక్నాలజీ యుగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంత గానో ఉపయోగ పడుతుందని, సాంకేతిక సమాచారాన్ని పొందు పరచే ఐటి రంగం లో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గర్భాం ఆదర్శ



పాఠశాల ప్రిన్సిపాల్ డి వి యస్ అరుణ అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కు రితిక ఫొటో స్టూడియో సాధన నెట్ సెంటర్ లో ఇంటర్న్షిప్ లో 10 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిందన్నారు. ఇందులో భాగంగా వర్కింగ్ స్టిల్స్,లో పరిజ్ఞానం పొందుటకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించుటలో లో భాగంగా ఈ సోమవారం ఐసీఎ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ పైడి.కార్తీక్, ఒకేషనల్ ట్రైనర్ పైడి.రమా కుమారి, విద్యార్థులు పాల్గోన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు

### - వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే కార్యాలయం

ఆమదాలవలస, జనవరి 20, మేజర్ న్యూస్

ఆమదాలవలస మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం నుంచి అభివృద్ధి పనులకు1.85 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర డైరెక్టర్ పురపాలన ప్రొసీడింగ్స్ ప్రకారము అడ్మినిస్ట్రేటివ్ మంజూరు చేయడంతో శానిటేషన్ మెరుగుపరిచేందుకు, గార్బేజ్ కంపాక్టర్ వాహనము, కాంపాక్టర్ బిన్స్, ఇతర సామాగ్రి కొనుగోలు చేసేందుకు 54 లక్షల రూపాయలు, కొత్తవలస పంపు హౌస్ జనరేటర్, భవనము, ప్రహరీ నిర్మాణం కోసం, అలమాజీపేట పంపు హౌస్ మరమ్మత్తుల కోసం సుమారు 27.21 లక్షలు మంజూరయ్యాయి. దీంతోపాటు పట్టణంలో



మోనింగి వారి వీధిలో తారు రోడ్డు నిర్మాణం కోసం 40 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించుటకు 63.42 లక్షల రూపాయలు మంజూరు కాబడ్డాయని తెలియజేశారు. ఈ నిధుల మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం నిధుల మంజూరు చేయడం వలన మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు వీలు కలుగుతుందన్నారు.

## ఘనంగా "అబ్కి బార్ ఆప్కేలియే' క్యాంపెయిన్

విశాఖపట్నం, మేజర్ న్యూస్ , జనవరి 20:

భారతదేశంలో కిస్నా డైమండ్ అండ్ జ్యుయలరీ తాజాగా తన వినియోగదారులకు 100 కార్లు బహుమతిగా ఇచ్చే క్యాంపెయిన్ని




ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు.అందులో భాగంగా భారతదేశ వ్యాప్తంగా అదృష్టవంతులైన వినియోగదారులకు 100 మారుతి సెలెరియో కార్లను అందజేసిందని . ఇందుకోసం 'అబ్కి బార్ అప్కేలియే' పేరుతో ఘనంగా క్యాంపెయిన్ని నిర్వహించిందన్నారు.ఈ క్యాంపెయిన్ ముగింపులో భాగంగానే అదృష్టవంతులైన వినియోగదారులకు 11 నగరాల్లో ఒకేసారి కార్లను అందించిందని . అందర్నీ ఆకర్షించి విశేషంగా ఆకట్టుకున్న ఈ క్యాంపెయిన్ లో 51,219 మందికి పైగా పాల్గొన్నారని . ఈ క్యాంపెయిన్ సెప్టెంబర్ 1, 2024న ప్రత్యక్ష ప్రసారం ద్వారా మొదలై జనవరి 18, 2025న ముగిసిందన్నారు . తమ వినియోగదారులకు ఎప్పటికప్పుడు లబ్ధి చేకూర్చుతూ వారికి విలువైన బహుమతులు అందించడంలో కిస్నా ఎప్పుడూ ముందు ఉంటుందని సంస్థ డైరెక్టర్ పరాగ్ షా తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### - నియోజకవర్గ ప్రజల నుంచి స్వీకరించిన 139 అర్జీలు - రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

సాలూరు/, మక్కువ ,జనవరి 20, మేజర్ న్యూస్:

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గిరిజన , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. కోటమి ప్రభుత్వం హయాంలోనే ప్రజా సమస్యలు పరిష్కారం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకొనే స్వాతంత్ర్యం వచ్చిందని, నియోజక వర్గ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. సోమవారం సాలూరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో మంత్రి పాల్గొని 139 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాలకు చెందిన అర్జీదారులు అధిక సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉండే సమస్యలను తక్షణ పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ప్రతీ సమస్యను జిల్లా అధికారుల సమక్షంలో పరిష్కరిస్తామని, గత ప్రభుత్వంలో భూసమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని మంత్రి తెలిపారు, ప్రజావేదికలో ఎక్కువగా భూసమస్యలు, ఇళ్ళ పట్టాలు, పింఛన్లు, టిడ్కో గృహాలు, రహదారులు, త్రాగునీరు తదితర సమస్యలకు చెందిన అర్జీలు వచ్చాయని ఆమె స్పష్టం చేశారు. వచ్చిన అర్జీలలో కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కావడంతో అర్జీదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావేదికలో పరిష్కారం కాని సమస్యలను ప్రాదాన్యత క్రమంలో పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**అర్జీలలో కొన్ని అర్జీల వివరాలు :-**

సాలూరు పట్టణంలో గత టీడీపీ హయాంలో 365 చ.అ. టిడ్కో ఇల్లు మంజూరుకాగా, రూ.12,500లు చొప్పున మూడు డీడీలు ఇచ్చామని, కానీ నేటికీ ఇల్లు ఇవ్వలేదని, కావున తమకు ఇళ్ళు ఇప్పించాలని 13వ వార్డు నుంచి పప్పుల లక్ష్మి, ఎం.కనకదుర్గ,ఎం.కృష్ణవేణి,ఎల్.కల్పన,పి.పార్వతి,డి. తిరుపతమ్మ,ఆర్.సరస్వతి,పి.గౌరి,జి.రేవతి తదితరులు మంత్రికి వివరిస్తూ దరఖాస్తును అందజేశారులిసాలూరు పెదకోమటి పేట 26వ వార్డు నుంచి కటమ పరమేశ్వరరావు మంత్రికి అర్జీని అందజేస్తూ తనకు 62 ఏళ్ల వయసు




అయినప్పటికీ ఇంతవరకు పింఛను మంజూరు కాలేదని, కావున పింఛను మంజూరుచేయాలని కోరారు. లిసాలూరు 9వ వార్డు ముత్తారసు వీధిలో నివాసముంటున్న ఎస్.తిరుపతిరావు అర్జీని అందిస్తూ, తనకు 15 నెలల క్రితం పక్షవాతం వచ్చిందని, సదరన్ సర్టిఫికేట్ లేకపోవడం వలన పింఛను రావడం లేదని, కావున సదరన్ సర్టిఫికేట్ ఇప్పించి, పింఛను మంజూరుచేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, సాలూరు మున్సిపల్ కమీషనర్ సిహెచ్.సత్యనారాయణ,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వై.సత్యం నాయుడు, ఐటీడీఏ ఏపిఓ పి.మురళీధర్, సాలూరు, పాచిపెంట, మక్కువ తహశీల్దార్లు ఎన్.వి.రమణ, డి.రవి, షేక్ ఇబ్రహీం,మండల అభివృద్ధి అధికారులు పాత్రో, రమాదేవి, స్వరూపా రాణి, డిఎల్డిఓ రమేష్ రమణ, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ వి.చిట్టిబాబు మెడికల్ ఆఫీసర్ శివకుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు కొట్టక్కి విద్యార్థిని ఎంపిక

రామభద్రపురం, జనవరి 20(మేజర్ న్యూస్) :



జాతీయ స్థాయి అండర్19 సాఫ్ట్ బాల్ పోటీలకు విజయం జిల్లా రామభంభద్రపురం మండలం కొట్టక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన రంగుల మౌనిక ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ బొత్స రత్న కిషోర్ తెలిపారు మహారాష్ట్రలోని ఈనెల 24 నుంచి 27 వరకు జరుగును. సాఫ్ట్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ చెందిన 16 మంది జట్టులోవిజయనగరం జిల్లా నుంచి ఈ బాలిక ఎంపికైనట్లు తెలిపారు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మౌనికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రావాడ భాస్కరరావు పాఠశాల ఉపాధ్యాయులు కాళ్లసురేష్ ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జనవరి 20, మేజర్ న్యూస్

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో మృతి చెందిన పలు కుటుంబాలను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సోమవారం పరామర్శించారు. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని హట్కో కాలనీ, అక్కి వలస, కృష్ణాపురం, తిమ్మాపురం తదితర గ్రామాల్లో మన కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె వి జీ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ముత్త విజయ్, అత్తులూరి రవికాంత్, సిమ్మ నాగరాజు, సాదు కామేశ్వరరావు,పొడుగు ముత్యాలు, కూన రామకృష్ణ, సంపత్ రావు రామారావు, మెట్ట చక్రధర్ రావు, హేమంత్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోపాలపురం'లో భూముల రీ-సర్వే ప్రారంభం

## -రైతు శ్రేయస్సు ధ్యేయముగా కూటమి ప్రభుత్వం.. - సారవకోట మండల టీడీపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ



**నరసన్నపేట జనవరి 20 మేజర్ న్యూస్:**
సారవకోట మండలం రెవెన్యూ సర్వే టీం మరియు భూ యజమానులు సమక్షంలోనే భూములు రీ-సర్వే చేస్తున్నట్లు సారవకోట మండలం గోపాలపురం గ్రామంలో మోడల్ రీ సర్వేలో పాల్గొన్న సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. రైతులు భయాందోళనలకు గురి కావద్దని, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని తప్పులు సరిచేయ టమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కత్తి'రి అన్నారు. యజమానులు భూమి వద్దకు వచ్చి హద్దులు చూపిం చేందుకు మూడుసార్లు అవకాశం కల్పిస్తారని,అప్పటికీ రాకుంటే వీడియోకాల్ ద్వారా అధికారులు ప్రక్రియను పూర్తి చేస్తారని, గోపాలపురం గ్రామంలో మాత్రమే పైలట్ ప్రాజెక్టు కింద రీ-సర్వే ప్రారంభించారని, గత ప్రభుత్వంలో నిధులు వృధా చేసి చేయటమే తప్ప రైతులకు మేలు జరగలేదని. రిసర్వేతో వైకపా ప్రభుత్వం విలువైన భూములు పెద్ద నాయకులు పేర్లతో ఆక్రమించుకొని రికార్డ్స్ తారుమారు చేసారని ఇప్పటికే లక్షల్లో పిర్యాదులు ఉన్నాయని, అందుకే పగడ్బందీగా మోడల్ రీ-సర్వే జరుపుతుందని సారవకోట మండల టీడీపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పంగ అప్పారావు, సర్పంచ్ ప్రతినిధి బమ్మిడి నాగు,విఆర్ఓ కొట్టు సుందరావు,గ్రామ సర్వేయర్లు గేదల రాంబాబు, సర్వే అధికార బృందం మరియు రైతులు పాల్గొన్నారు.

## సిటు వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు మృతి తీరనిలోటు

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల



**కొత్తూరు జనవరి 20(మేజర్ న్యూస్ )**
సిపియం నాయకులు, పూర్వపు శ్రీకాకుళం జిల్లా సిటు వ్యవస్థాపక అధ్యక్షులు విజికే మూర్తి మరణం కమ్యూనిస్టుఉద్యమాలకు తీరని లోటని,సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ అన్నారు. కొత్తూరు లో నిర్వహించిన మూర్తి సంస్మరణ సభ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఏర్పాటైనసభ ఆయన మాట్లాడుతూఆయన సిపిఎం పార్టీ లో కాకుండ ప్రజా సంఘాల్లోప్రజా సమస్యలు కోసం పోరాడి ప్రజలు పక్షాన నిలిచారని సిర్ల కొనియాడారు.1972 లో యల్ ఐ సి లో ఉద్యోగిగా చేరారని, అప్పట్లో సిటు వ్యవస్థాపకఅధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారని అన్నారు.1971లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పని చేసి, జ్యుట్, శ్యాంపిష్టన్ కార్మికుల సుదీర్ఘ పోరాటంలో కీలక పాత్ర పోషించారని సిర్ల అన్నారు.ఆయన మరణించే నాటికి గరిమెల్ల విజ్ఞాన కేంద్రానికి అధ్యక్షునిగా, ఉత్తరాంధ్ర అభివృద్ధివేదికకు ఉపాధ్యక్షులు గా పనిచేశారు.ఆయన కుటుంబీకులకు ప్రఘాడ సానుభూతి తెలియ జేశారు.కార్యక్రమం లో సిపియం నాయకులునిమ్మక అప్పన్న , సింహాచలం, కృష్ణ , తులసీ రావు తదితరులు పాల్గొన్నారు.

### మెగా ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను

## పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, జనవరి 20(మేజర్ న్యూస్ )**
రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా పాడి రైతులకు ఉచిత పశు వైద్య సేవలను అందించాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది అని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు సోమవారం జమ్మదేవిపేటలో ఉచిత పశు మెగా వైద్య శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 20 నుండి 31.వరకు రోజుకి 2(రెండు) టీములు చొప్పున రెండు గ్రామాలలో మండలము మొత్తం ఈ శిబిరాలు నిర్వహిస్తారు అన్నారు . ఈ రోజు మండలంలో జమ్మాదేవిపేట అలాగే మార్లాపల్లి గ్రామాలలో పశు ఆరోగ్య శిభిరాలు నిర్వహిస్తున్నారని ఈ శిబిరాలలో పశువైద్య చికిత్సలు, గర్భ కోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన సదస్సులు నిర్వహించ బడతాయి అని ఆమె తెలిపారు ఈ శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు,మాజీ జీడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు మరియు వెట్నరీ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

**రావికమతం జనవరి 20 మేజర్ న్యూస్ :**
మండలంలో మట్టవాని పాలెం గ్రామానికి చెందిన గేదెల ఈశ్వరమ్మ (60) విశాఖ కేజిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 14న ఆమెకు అస్వస్థతగా ఉన్నందున చికిత్సకై కుమారుడు ద్విచక్ర వాహనం పై అనకాపల్లి ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా కుంద్రం వద్ద రోడ్డు ప్రమాదానికి గురైంది. గాయాలతో ఉన్న ఆమెను విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### - శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి



నరసన్నపేట/పోలాకి జనవరి 20 మేజర్ న్యూస్ : రైతు శ్రేయస్సు ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను 20 వ తేదీ నుండి 31వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిందని, పశువులకు ఉచిత వైద్యం అందించడం, గర్భ కోసం వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణకు మందులు పంపిణీ, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బస్సు పెంపకం పై శాస్త్రీయ యాజమాన్యం పై రైతులకు అవగాహన ఈ శిబిరాల ద్వారా అందించనున్నారని పశు పోషణ దారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం మబగాం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే .ముందుగా పశువైద్య శిభిరం ఏర్పాట్లు పరిశీలించి పాడి పశువుల వలన నిత్యం ఆదాయం ఉంటుందని, రైతు సోదరులు పశు వుల వ్యాధులకు కావలసిన వైద్యం అందించే నిమిత్తం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## గోపాల్ కుటుంబానికి అండగా వైయస్సార్సీపి

### అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అరకులోయ, జనవరి 20, మేజర్ న్యూస్:**
అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన గిరిజన సీనియర్ నాయకుడు శెట్టి.గోపాల్ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం పేర్కొన్నారు.మండలంలోని మాదల గ్రామంలో వైయస్సార్సీపి మండల కార్యదర్శి శెట్టి. గోపాల్ భౌతిక కాయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించి సోమవారం ఘన నివాళులర్పించారు.అంతేకాకుండా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలుపుతూ ధైర్యంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన శెట్టి.గోపాల్ అకాల మరణం పార్టీకి,ప్రజలకు తీరని లోటన్నారు. వైయస్సార్సీపి బలోపేతానికి గోపాల్ ఎనలేని కృషి చేసినట్టు ఆయన చెప్పారు.అందరివాడుగా పేరొందిన శెట్టి.గోపాల్ విశాఖపట్నం గీతం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడన్న సమాచారం తనను బాధ కలిగించిందని, ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యానని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం స్వగ్రామం మాదలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు శెట్టి.గోపాల్ అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అరకులోయ వైయస్సార్సీపి ఎంపీటీసీ దురియా.ఆనంద్ కుమార్, వైయస్సార్సీపి నాయకులు శెట్టి. అప్పాలు,కమ్మిడి.అశోక్,ఒలేసి.రాజ్ కుమార్, గన్నెల పంచాయతీ సర్పంచ్ బొజ్జ,పలు రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు, ప్రభుత్వ గిరిజన ఉద్యోగ,ఉపాధ్యాయులు,పాత్రికేయులు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సారవకోట, జనవరి 20, మేజర్ న్యూస్ :**
సారవకోట మండలంలో గుమ్మ పాడు కుమ్మరి గుంట గ్రామాలలో సోమవారం పశు శాఖ సిబ్బంది పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయగా రైతులు వచ్చి అవగాహన సదస్సులో పాల్గొన్నారు రైతులకు మేలు జరిగే విధంగా కూటమి ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు 48 గంటల్లో రైతు ఖాతాల నగదు జమ చేయడం మూగ జీవులు పశువుల కోసం గోకులాలు షెడ్లు పశు భీమా పశు కిసాన్ క్రెడిట్ కార్డులు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మేలు జాతి దూడలు జన్మించే విధానం పశుపోషకాలకు సంపూర్ణ మిశ్రమ దాన 70% రాయితీతో పశు విత్తనాలు పంపిణీ బహువార్షిక పశుగ్రాసాలు పెంపకం వైద్య సేవల కోసం సంచార పశు వైద్య వాహనాలు పలు రకాల పథకాలు అమలు అమలు చేయడం ప్రభుత్వం చేపడుతుంది ఈ శిబిరాలు పశువులు ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్నారని వైద్యులు చల్ల కిషోర్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ స్థానికులు ఓటమి నాయకులు పశ్చాక సిబ్బంది పాల్గొన్నారు.

## అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయండి

**కొత్తూరు జనవరి 20(మేజర్ న్యూస్ ) :**
తెలంగాణా నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్ట ధ్వంశం చేసిన సంఘటన లో దీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్తున్న ప్రొఫసర్ గడ్డం లక్ష్మణ్ , ప్రొఫసర్ హరగోపాల్ ను వెంటనే విడుదల చేయాలని పౌరహక్కుల



సంఘం ప్రధానకార్యదర్శి యన్ నారాయణ రావు డిమాండ్ చేశారు. మైలారం గుట్ట ధ్వంశం తో మైలారం ప్రజలు జీవించే హక్కు ప్రమాదం లో పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్న ప్రభుత్వం పెడచేవిన పెడుతుందని, మైనింగ్ సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్ చేయడానికి వీలు లేదని చట్టాలు చెబుతున్నప్పటికీ ప్రభుత్వ పెద్దలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.ప్రజా శ్రేయస్సు బద్దంగా నిరాహార దీక్ష చేయాలనుకొన్న గ్రామస్తులను ప్రొఫసర్ లక్ష్మణ్, హరగోపాల్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.అరెస్ట్ చేయడాన్ని పౌరహక్కుల సంఘం ఖండిస్తుందని అన్నారు.

### ప్రతి ఇంటికి తాటి పూడి నీరు అందించేందుకు

## కృషి చేస్తాను : ఎమ్మెల్యే కోళ్ల

**లక్కవరపుకోట, జనవరి 20(మేజర్ న్యూస్ )**
ఎస్ కోట నియోజక వర్గం లోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడం అలాగే తాటిపూడి నీటిని అందరికి అందేలా తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు సోమవారం మండలములోని జమ్మదేవిపేట గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా 31.90 లక్షల వ్యయంతో చేపట్టే కొళాయి పనులకు ఎమ్మెల్యే కోళ్ల శంకుస్థాపన చేసారు ఈ సందర్భాంగా ఆమె మాట్లాడుతూ" మొన్న జరిగిన ఎన్నికల్లో ఎంతో దృఢనిచ్చయంతో ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని నమ్మకం అలాగే అభిమానంతో గెలిపించారని, ఈ ఎన్నికల్లో



జమ్మాదేవిపేట ప్రజలందరూ నాకు మంచి మెజారిటీ ఇవ్వడం జరిగిందని, టీడీపీ కి కంచుకోట జమ్మదేవిపేట అని మరోసారి నిరూపించారని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు . జమ్మాదేవిపేట గ్రామంలో గల 354 ఇళ్లల్లో ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రొంగలి సన్యాసి రావుని ఆదేశించడము జరిగింది ఆమె తెలిపారు పార్టీలతో సంబంధము లేకుండా ప్రజలకు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన అలాగే పథకాలు అందించడమే తన శైలి గా ఆమె తెలిపారు జలజీవన్ ప్రాజెక్టు క్రింద ఈ నియోజకవర్గానికి త్వరలో 90 కోట్ల నిధులు కేటాయింపు జరుగుతాయన్నారు. జమ్మాదేవిపేట గ్రామంలో గల ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ బిల్డింగ్, చంద్రబాబు నాయుడు ఒకప్పుడు మాటిచ్చిన కళ్యాణ మండప భవన నిర్మాణానికి నిధులు,అలాగే మహనీయులు డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు,పంచాయతీ భవనం పూర్తి నిర్మాణానికి నిధులు, స్కూల్ బిల్డింగ్స్, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకి గాని ఈ ఐదు సవంత్సరాలలో అంచెలంచెలుగా పూర్తి చేస్తానని హామీని గ్రామస్థులకు ఇవ్వడం జరిగింది. ఆర్డబ్ల్యూఎస్ డీ ఈ ఈ పైడిరాజు న్ మాట్లాడుతూ "గ్రామానికి ఇంటింటికి త్రాగు నీరు రావడానికి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఎంతో కృషి చేసారని 25% నిధులను ఖర్చు చేసి పనులు ప్రారంభించేలా చేయడం వలన జిల్లాలో అన్ని చోట్ల ఆగిపయినా ఈ పనులు మన నియోజక వర్గంలో కొనసాగుతున్నాయన్నారు టీడీపీ ప్రబుత్వము మాట ఇస్తే చేసి చూపిస్తుంది అని చేసిన పనిని మాత్రమే ప్రజలకు చెబుతారు ఇదే టీడీపీ నాయకుల నిబద్ధతగా మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు,మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు,మాజీ సర్పంచ్ కొట్యాడ ఈశ్వరరావు,అధికారులు,మండ ల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్సీ పెన్షన్ పరిశీలన

**రామభద్రపురం, జనవరి 20, మేజర్ న్యూస్:**
మండలంలో పిహెచ్ కింద పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులను డాక్టర్లు బృందం పరిశీలించారు రామభద్రపురం మండలంలో 8 గ్రామాలు చెందిన 12 మంది లబ్ధిదారులు ఉన్నారు ఈ సందర్భంగా డాక్టర్ రమణ డాక్టర్ శైలజతో కూడినమెడికల్ బృందం పెన్సర్లు ఇంటికి వెళ్లి పరిశీలించి వారికి ఏ విధంగా నయం అయినది లేనిది అడిగి తెలుసుకున్నారు అలాగే ఈ పరిశీలన రిపోర్టు ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు మండలంలో కొట్టక్కి జన్నివలస తారాపురం బూసయావలస కోటశి ర్లం నాయుడు వలస పాత రేగ రామభద్రపురం లో ఉన్న సచివాలయంలో ఈ పెన్షన్ తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం ఆరిక తోట పిహెచ్సి వైద్యాధికారి దీపిక్ రాంబద్రపురం పిహెచ్ వైద్యాధికారి దిలీప్ కుమార్ నాయుడు వలస పంచాయతీ కార్యదర్శి అడప ఈశ్వరరావు బూసా యవలస పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ చిట్టురు శ్రీనివాసరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌లో

### పాల్గొన్న కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు



**బాడంగి, జనవరి 20, మేజర్ న్యూస్:**
సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం ను కూటమి ప్రభుత్వం నిర్వహించింది ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, కోడూరు గ్రామానికి చెందిన రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైక్టర్ కొల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన అర్జీలను స్వీకరించారు. బాధితుల నుంచి వచ్చిన వినతులన్నీంటిని సంబంధిత అధికారులకు పంపించి సత్వర పరిష్కారం చూపుతామని అర్జీదారులకు నాయకులు హామీ ఇచ్చినట్లు చర్వాని ద్వారా సూర్య ప్రతినిధికి డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు తెలియ పరిచారు గత వైఎస్సార్సీపీ పాలనలో జరిగిన భూ అక్రమణలు, దౌర్జన్యాలకు సంబంధించిన వినతులే ఎక్కువగా వస్తున్నాయని ఆయన తెలిపారు వైఎస్సార్సీపీ నాయకులు తమ భూములను అన్యాయంగా ఆక్రమించుకున్నారంటూ పేదలు, మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి వినతులు ఇస్తున్నారని ఆయన తెలిపారు. తమ భూములను 22ఏ కింద చేర్చి అసైన్డ్ భూములు అంటున్నారని, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఈ సందర్భంగా ఆయనఎద్దేవా చేశారు. అందుకు ఇప్పుడు వస్తున్న ఫిర్యాదులే సాక్ష్యమని ఆయన తెలిపారు. ఫిర్యాదులను వాటి శాఖలకు పంపించి వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

## పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**సారవకోట, జనవరి 20, మేజర్ న్యూస్ :**
సారవకోట మండలంలో గుమ్మ పాడు కుమ్మరి గుంట గ్రామాలలో సోమవారం పశు శాఖ సిబ్బంది పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయగా రైతులు వచ్చి అవగాహన సదస్సులో పాల్గొన్నారు రైతులకు మేలు జరిగే విధంగా కూటమి ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు 48 గంటల్లో రైతు ఖాతాల నగదు జమ చేయడం మూగ జీవులు పశువుల కోసం గోకులాలు షెడ్లు పశు భీమా పశు కిసాన్ క్రెడిట్ కార్డులు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మేలు జాతి దూడలు జన్మించే విధానం పశు పోషకాలకు సంపూర్ణ మిశ్రమ దాన 70% రాయితీతో పశు విత్తనాలు పంపిణీ బహువార్షిక పశుగ్రాసాలు పెంపకం వైద్య సేవల కోసం సంచార పశు వైద్య వాహనాలు పలు రకాల పథకాలు అమలు అమలు చేయడం ప్రభుత్వం చేపడుతుంది ఈ శిబిరాలు పశువులు ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్నారని వైద్యులు చల్ల కిషోర్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ స్థానికులు ఓటమి నాయకులు పశ్చాక సిబ్బంది పాల్గొన్నారు.

### మృతి చెందిన కుటుంబ సభ్యులను

## పరామర్శించిన ఎమ్మెల్యే



**సారవకోట, జనవరి 20, మేజర్ న్యూస్**
సారవకోట గ్రామానికి చెందిన రగుతూ అప్పారావు కిన్నెరవాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బంది అప్పయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సోమవారం పరామర్శించారు కిన్నెరవాడ మాజీ సర్పంచ్ టీ లచ్చుము స్థానికులు ఈయనతో పాటు రాష్ట్ర టిడిపి పార్టీ బీసీ సెల్ నాయకులు ధర్మాన తేజ్ కుమార్ సురవరపు తిరుపతిరావు బోయిన రవికుమార్ మాజీ ఎంపీటీసీ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో

# పారదర్శకంగా పూర్తి చేయాలి

## ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి, జనవరి 20, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన 2024-2025 ఆర్థిక సంవత్సరానికి చేయాల్సిన పని దినాలను 7 లక్షల పై గా చేయాల్సి ఉంది కనుక లక్ష్యాలను పూర్తి చేయాలని చేయాలని ఆయన సూచించారు ప్రతి గ్రామ పంచాయతీ కి నిర్దిష్ట లక్ష్యం ఇవ్వటం జరిగింది.ప్రతి గ్రామ పంచాయతీ లో 250 మందికి పని కల్పించాలి.కావున ఈ లక్ష్యాలను సాధించేందుకు ప్రజలు కూడా సహకరించాలని ప్రజలు వారి వారి పనులలో నిమగ్నమై ఉన్నప్పటికీ ఈ పనులు కూడా చేయాల్సివుంది అని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు అలాగే హౌజింగ్ పని దినాలు ను పూర్తి చేయాలని చెప్పటం జరిగింది.అలాగే 2025- 2026 సంవత్సరమునకు కావాల్సిన రిజిస్టర్ అలాగే బ్లూ ఫమ్స్ ఇండెంట్ ఇవ్వాలని కోరడమైనది.ఇందులో ఏవరేజ్ వేస్ కూడా తగ్గ కుండా చూడాలని సాంకేతిక సహాయకులు కు సూచించారు వేతనదారులకు ప్రభుత్వం ఇచ్చే ఉపాధి వేతనం పూర్తిస్థాయిలో ఒక రోజుకు 300 రూపాయలు వచ్చేటట్లు మీరంతా వారికి పని కల్పించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉపాధి హామీ పథకం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు పెండింగ్‌లో ఉంచరాదు

-ఖచ్చితమైన సమాచారం అందజేయాలి - 91 అర్జీలు స్వీకరించారు - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం టౌన్, జనవరి 20, మేజర్ న్యూస్:** అర్జీలు పెండింగ్ లో ఉంచరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అర్జీలపై సత్వర పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కార్యాలయంలో ఒక అర్జీల మోనిటరింగ్ అధికారిని, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను ఏర్పాటు చేసుకొని వచ్చే అర్జీలపై పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీలు పై మోనిటరింగ్ అధికారి రోజు వారి సమీక్షిస్తుండాలని పేర్కొన్నారు. వారం లేదా రెండు వారాలకు ఒకసారి జిల్లా అధికారి అర్జీలు పై సమీక్ష చేసుకుంటే అర్జీలు పరిస్థితి తెలుస్తుందన్నారు. మండల స్థాయిలో ఉన్న అధికారులు కూడా వారి కార్యాలయాల్లో జిల్లా స్థాయి కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకుంటే అర్జీలు పరిష్కారానికి ఆలస్యం లేకుండా త్వరితగతిన డిస్పోజ్ చేయవచ్చని వెల్లడించారు. అర్జీదారునికి ఖచ్చితమైన సమాచారం అందజేయాలన్నారు. 91 అర్జీలు స్వీకరించగా ఇందులో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, ఎపి టౌన్షిప్, ఎపి హౌసింగ్, ఎపిఈపీడిసియల్, పశుసంవర్ధక శాఖ, స్కిన్ డెవలప్‌మెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విభిన్న ప్రతిభా వంతులు, గ్రామీణాభివృద్ధి, వాటర్ రిసోర్సెస్, స్కూల్ ఎడ్యుకేషన్, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, దేవదాయ శాఖ, మైన్స్ అండ్ జియాలజి, తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజ ఉండగా ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వంతో కార్యకర్తకు ఆత్మగౌరవం..

- పురుషోత్తంనగర్, రాజీవ్ నగర్ కాలనీల లో ముమ్మరంగా సభ్యత్వ నమోదు.



**నరసన్నపేట జనవరి 20 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణం పురుషోత్తం నగర్ రాజీవ్ నగర్ కాలనీలలో పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, మాజీ వార్డు సభ్యులు గునుపూరు రామలక్ష్మి, తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి రావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీవాసులు స్వచ్ఛందంగా నమోదు ప్రక్రియలో పాల్గొన్నారు. వంద రూపాయల సభ్యత్వంతో కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా 5 లక్షల రూపాయల ప్రమాద బీమా అందించే టిడిపి సభ్యత్వం కార్యకర్తగా గౌరవాన్నిస్తుందని, నిజాయితీ గల పార్టీ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు లభిస్తుందని, దేశ చరిత్రలోనే పార్టీ కార్యకర్త సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న పార్టీ ఆదినాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని వీరు నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుణుపూరు రామలక్ష్మి, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, తెలుగు యువత అధ్యక్షులు రావడ గణపతి రావు, బొచ్చ జయరాం పాల్గొన్నారు.

# కొత్తూరు మండలంలో లోతుగెడ్డ పరామర్శలు



**కొత్తూరు జనవరి 20(మేజర్ న్యూస్ )** మండల పరిషత్ నేత దేశం నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు మండలంలో సుడిగాలి పర్యటించారు. తన పర్యటన లో పలువుర్ని పరామర్శించారు. ఒంద్రుజోల గ్రామానికి చెందిన పడాల నాగభూషణ రావు ప్రమాదంలో కాలు విరిగి పోవడంతో ఒంద్రుజో లవెళ్లి ఆయన్ని పరామర్శించారు . నేరడి గ్రామానికి చెందిన పడ్డాన లోకేష్ తండ్రి రామారావు అనారోగ్యం తో ఇటీవల మృతి చెందడం తో ఆయన కుటుంబకుల్ని లోతుగెడ్డ పరామర్శించారు.ఆయన వెంట పడాల వెంకట కృష్ణ, బామిడి రాజు , లోతుగెడ్డ రాంబాబు, జంక శంకర్, రేగాన తిరుపతిరావు , గేదెల బాస్కరరావు,బోర చంద్రయ్య, పడాల సత్యారావు, పడాల తిరుపతిరావు,ఢిల్లేశ్వరావు , సింహాచలం తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ గ్రామదేవత అమ్మ తల్లి యాత్ర ఉత్సవాలు

**సారవకోట, జనవరి 20, మేజర్ న్యూస్ :** కొమ్మవలస గ్రామం తొగిరి పంచాయతీ శ్రీ గ్రామ దేవత అమ్మ తల్లి ఆలయం 5వ యాత్ర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి విద్యుత్ అలంకరణలతో గ్రామంలో అలంకరణలు ప్రదర్శిస్తున్నారు చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు పూజల్లో పాల్గొంటున్నారు సోమవారం భారీ అన్నసంతర్పణ నిర్వహించారు ఆదివారం నుండివినోద కార్యక్రమాలు మూడు రోజులు పాటు ప్రదర్శిస్తున్నారు ఈ కార్యక్రమాలు గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు



# లక్ష్మిపురంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం



**సంతబొమ్మాళి, జనవరి 20,మేజర్ న్యూస్:** సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం గ్రామంలో సోమవారం ప్రత్యేక ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. . ఈ శిబిరం లో పశు ఆరోగ్యం, గర్భ కోస వ్యాధి చికిత్సలు కార్యక్రమంలో భాగంగా 42 పశువులకు చూడు పరీక్షలు, 55 లేక దూడలకు నత్తల నివారణ మందులు, 18 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 35 పశువులకు సాధారణ చికిత్సలు అందించామని సంతబొమ్మాళి పశు వైద్యాధి కారి కె అప్పలసూరి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తంగి రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరం లో టెక్కలి డివిజన్ పశు సంవర్ధక శాఖ సహాయక సంచాలకులు వి విజయరాజు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు డాక్టర్ సత్య ప్రకాష్ టెక్కలి అసిస్టెంట్ డైరెక్టర్ జి రఘునాథ్ దగ్గరుండి పర్యవేక్షణ చేశారు ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు రెడ్డి అప్పన్న, కర్రి విష్ణు మూర్తి, సర్పంచ్ కళింగ పట్నం లక్ష్మి అప్పారావు, నీటి సంఘం అధ్యక్షులు అల్లు రమేష్, కోటబొమ్మాళి మండలం పశు వైద్యాధికారి లక్కినేని కిరణ్ కుమార్ సంతబొమ్మాళి మండలంపారా వెటర్నరీసిబ్బంది, పశు సహాయకులు, అటెండర్స్ గోపాల్ మిత్రులు పాల్గొన్నారు..

# మండలంలో మొదలైన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**కోటబొమ్మాళి, జనవరి 20, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20 నుండి 31 వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా సోమవారం మండలంలోని మంచాలపేట, పెద్దబమ్మిడి గ్రామాలలో రెండు ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. దీనిలో



భాగంగా 42 పశువులకు 162 గొర్రెలకు, 46మేకలకు నట్టల నివారణ మందులను వేయడం జరిగినది. అంతేకాకుండా 389 గొర్రెల్లో అమ్మవారు టీకాలు , 88 మేకల్లో అమ్మవార టీకాలు, 124 కోళ్లల్లో కొక్కెర వ్యాధికు నివారణ టీకాలు, అలాగే 6 అనారోగ్యంగా ఉన్న పశువులు, 9 ఎదకు రాని పశువులు, 12 చూడి పరీక్షలు, 11 చూడి నిలవని పశువులకు గర్భస్థ పరీక్షలు చేయటం అయినది. గతంలో గ్రామాలలో వ్యాధి నివారణ టీకాలు పడని పశువులలో.. 12 జబ్బవాపు, 8 గొంతువాపు, 18 ముద్దచర్మ వ్యాధి, 16 గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయటం అయినది. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ ఎం. లోకనాథం, పశువైద్యాధికారులు డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్, డాక్టర్ ఎం.ప్రజ్ఞచైతన్య, పశుసంవర్ధక సహాయకులు బలరాం,పద్మ మరియు మండల సిబ్బంది యావన్మందితో పాటు శిమ్మ నారాయణ,అనపాన శ్రీను, మంచాల హరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పనులు త్వరిత గతిన పూర్తి చేయండి

అధికారులకు ఆదేశాలు..

రథసప్తమి ఏర్పాట్లు పనులు పరిశీలించిన శాసనసభ్యులు శంకర్



**శ్రీకాకుళం టౌన్, జనవరి 20, మేజర్ న్యూస్:** రథసప్తమి సందర్భంగా చేస్తున్న అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం అరసవల్లి మిల్లి జంక్షన్, అరసవెల్లి రోడ్డు మార్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో సహా పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును తెలుసుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మెండ దాసునాయుడు, మున్సిపల్ ఎంఈ, వన్ టౌన్ సిఐ, ట్రాఫిక్ సిఐ, వన్ టౌన్ ఎస్ఐ, తెదేపా నాయకులు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులుతో సంపూర్ణ ఆరోగ్యం

## ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి,జనవరి 20,మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కాయగూరలు, ఆకుకూరలు ను మండల పరిషత్ కార్యాలయం ముందు ఉంచి విక్రయించారు ఈ సందర్భంగా ఎంపీడీవో




మాట్లాడుతూ ఎలాంటి రసాయనిక ఎరువులను వినియోగించకుండా ప్రకృతి సిద్ధమైన కూరగాయలు , ఆకుకూరలు పండించే విధానం పై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన ప్రకృతి సిబ్బందికి సూచించారు ఎక్కువ రసాయనిక ఎరువులు వాడటం వలన మృత్తికా తన సహజ గుణాన్ని కోల్పోయి నిస్సరం అవుతుంది అని మానవుని ఆరోగ్యం పై చెడు ప్రభావాన్ని చూపుతుందని కావున వీలైనంతవరకు ప్రజలు రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అవగాహన చేసుకొని అమలు చేయాలని ఆయన కోరారు మండల పరిషత్ ప్రాంగణంలో ఖాళీ స్థలం లో ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయల పంటలు వేసి ఈ విధాన్ని ప్రోత్సాహ హిస్తున్నమని ఈ సందర్భంగా ఆయనతెలిపారు ప్రతి రైతు కూడా ప్రధాన పంటలో ఆరు రకాలు ఆర్డీఎస్ విత్తనాలు విత్తుకోవాలి అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు అడ్మిని ఆఫీసర్ శ్రీలక్ష్మి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఐ సి ఆర్ పి టి కుమారి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# గొల్జాం గ్రామములో జనవరి 27 తులసి ఆయుర్వేద సిద్ధ వైద్య శిబిరం

**లక్కవరపుకోట, జనవరి 20 మేజర్ న్యూస్:** మండలములోని డలం గొల్జాం గ్రామంలో ప్రజలు అందరూ ఆరోగ్యంగా జీవించాలానే తలంపుతో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం, విశాఖపట్నం వారి సహకరం తో తులసి ఆయుర్వేద సిద్ధ వైద్య బృందం వారిచే ఉచిత సిద్ధ వైద్య మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తూర్పాటి సంతోసమ్మ రామకృష్ణ దంపతులు తెలిపారు ఈ శిబిరం లో మోకాళ్ళ నొప్పులు, వెన్నుముక నొప్పి, మెడ నొప్పి, భుజాల నొప్పులు, కీళ్ళ నొప్పులు మొ.. సమస్యలతో బాధ పడుతున్న వారికి సేవా దృక్పథంతో ఉచిత సిద్ధ వైద్యం అందిస్తారని వారు తెలిపారు వీరు అనేక దశాబ్దాల నుండి మోకాళ్ళ నొప్పులు నడుము నొప్పులు స్పాండిలైటిస్ భుజం నొప్పులు వెన్నుపూస సంబంధిత ఇబ్బందులు సరిజేయడంలో



సిద్ధహస్తులు.అని వీరి 9 నెలలుగా మన వుత్తరాంధ్ర లో ఉచిత సిద్ధ వైద్యం మెడికల్ క్యాంపులద్వారా ఎంతో మంది ఎన్నో సంవత్సరాలనుండి మోకాళ్ళ నొప్పులు నడుము నొప్పులు స్పాండిలైటిస్ భుజం నొప్పులు తో బాధ పడుతున్న వందలాది ప్రజలు ఉపశమనం కలిగించారు అన్నారు అత్యంత పురాతన సాంప్రదాయ ప్రాచీన సిద్ధ వైద్యం ప్రాచుర్యం లోకి తీసుకుని రావాలని సంకల్పం తో ప్రతీ నెల మన రాష్ట్రం లో వివిధ ఊర్లులలో ఉచిత సిద్ధ వైద్యం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగుతుంది వారు తెలిపారు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం వారు సిద్ధ వైద్యం మెడికల్ క్యాంపును పూర్తిగా సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న కార్యక్రమం అని ఏ విధమైన రుసుము చెల్లించనవసరం లేదు. ఎవరి సౌకర్యములు వారే చూసుకో వలెను అని అన్నారు ఈ అత్యంత పురాతన సాంప్రదాయ ప్రాచీన సిద్ధ వైద్యం అందరికీ అందుబాటులోకి తేవాలని కృషిచేస్తున్న భారత్ జాతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి శ్రీ జలగం కుమారస్వామి కి శ్రీ తులసి సిద్ధ ఆయుర్వేద వైద్యశాల, హైదరాబాద్ సిద్ధ వైద్యుల బృందం శ్రీ జగదీశ్, శ్రీ శ్రీనాథ్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు . జనవరి 27 తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి గొల్జాం గ్రామ పంచాయతి ఆఫీస్ నందు ఈ సిద్ధ ఆయుర్వేద ఉచిత వైద్య శిభిరం నిర్వహింపబడును అని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చల్లపేటలో ఎల్సిడి సర్వే...

**జలుమూరు జనవరి 20 మేజర్ న్యూస్:** జలుమూరు మండలంలోని చల్లవానిపేటలో సోమవారం నాడు అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ఎల్సిడిసి సర్వేను నిర్వహించారు. చల్లవానిపేట వైద్యాధికారి సిహెచ్ వంశీకృష్ణ ఈ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ చిన్న రాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

